వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 28, మే, 2023 16 పేజీలు

## మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేయాలి


16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య


2 లో..


## గుడికుంట శిఖం భూమిలో బ్లాక్‌మెయిల్ రాజకీయం

వీడని గుడికుంట భూ వివాదం
రైతుల పక్షాన మెజార్టీ వ్యక్తులు
భూ యజమానివైపు మరికొంత మంది
రూ. 10 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వాట్సాప్ సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు

ములుగు, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో గుడికుంట వివాదంలో బ్లాక్ మేల్ రాజకీయం కొనసాగుతుంది. ఈ భూ వివాదంలో గ్రామానికి చెందిన రైతులు శిఖం భూమి కబ్జాకు గురవుతుందని, గుడికుంట శిఖం భూమిని కాపాడాలని ఆందోళన చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## చేపల కోసం చెరువు నీరు వృథా

వివరాలు 2 లో..



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ ఎటువంటి అనుమతీ లేకుండా వారంరోజులుగా పెద్దచెరువు తూమును ఓపెన్ చెయ్యడంతో నీరు వృథాగా పోతోంది. కేవలం చేపలు పట్టుకోవడం కోసమే చెరువులోని నీటిని బైటకు వదులుతున్నారనే ఆరోపణలున్నాయి. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది.

నీటి కోసం అల్లాడుతున్న పశుపక్షాదులు
పట్టించుకోని సంబంధిత అధికారులు
9 అడుగుల నుంచి 5 అడుగులకు చేరిన నీరు


2 లో..

## భూములు కోల్పోతున్న రైతులు

మేడారం, ప్రభాతవార్త : ఆదివాసీ గిరిజనులు, పూజారులు సాగు చేసుకుంటున్న భూములపై సర్కారు కన్నుపడింది. భక్తుల కోసం అని సత్రాలు నిర్మిస్తామని ఆలోచనకు పదును పెట్టారు. మేడారం భూములపై రచ్చ రచ్చ నడుస్తుంది. గిరిజనులు, రెవెన్యూ అధికారికి మధ్యన భూములు లాక్కుంటున్నారనే విషయం తీవ్రస్థాయికి చేరింది. మేడారంలో మొదలైన ఈ లొల్లి జిల్లా కేంద్రానికి చేరింది.


గిరిజనుల భూములను లాక్కుంటున్నారనే పెద్ద ఎత్తున ఆరోపణ
పాలక పక్షానికి చెందిన ఓ ముగ్గురు ప్రజాప్రతినిధులు చెయ్యి కలిపిన వైనం
ఇప్పటికే భూముల సర్వే ప్రారంభించిన ములుగు ఆర్డీవో

## స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ రైలుబోగిలో పొగలు


3లో..

గార్ల, ప్రభాతవార్త: దిగువలైన్‌పై త్రివేండ్రం వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుబోగి నుండి అకస్మాత్తుగా పొగలు వ్యాపించడంతో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అరగంటపాటు నిలిచిపోయింది.

## పెద్దసారు లేకపాయే.. సిబ్బంది రాకపాయే


రాముడులేని అయోధ్యగా కలెక్టర్ కార్యాలయం 16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్ ప్రభుత్వం అన్నిశాఖలను ఒకే చోటకు తీసుకవచ్చి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ఆకార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం పాతపద్ధతిలోనే తమ విధులను నిర్వహిస్తున్నారు.



# గుడికుంట శిఖం భూమిలో బ్లాక్‌మెయిల్ రాజకీయం



(మొదటి పేజీ తరువాయి..)

లేదు ఆ భూమిని తాను డబ్బులు పెట్టి కొనుగోలు చేశానని, అధికారులు ఇచ్చిన హక్కు పత్రాలు ఉన్నాయని భూమి యజమాని అధికారులకు తెలుపుతున్నారు. ఈ భూమి విషయంలో మెజార్టీ వ్యక్తులు రైతుల పక్షాన నిలబడగా, కొద్ది మంది గ్రామానికి చెందిన వ్యక్తులు భూమి కొనుగోలు చేసిన యజమాని పక్షాన నిలబడ్డారు. గ్రామానికి చెందిన కొంత మంది తనను రూ.10 లక్షలు డిమాండ్ చేశారని భూమి యజమాని లేతాకుల రఘుపతి రెడ్డి పేర్కొనగా, అతని వద్ద ఉన్న వీడియోలను జవహర్ నగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ములుగు జిల్లాలో ఉన్న ఓ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. భూ యజమాని వద్ద ఉన్న వీడియోలను సాంపిల్‌గా కొన్ని వీడియోలు పోస్టుచేయడం జరిగిందని, మరిన్ని వీడియోలను కొద్ది రోజుల్లో పోస్టుచేస్తామని పేర్కొన్నారు. వీలైనంత త్వరలో తన దగ్గరున్న మరిన్ని వీడియోలను ప్రజల ముందుంచుతానని పేర్కొంటున్నారు. తనను బ్లాక్ మెల్ చేస్తున్న వ్యక్తులను తన దగ్గరున్న ఆధారాలతో కోర్టులో మళ్లీ కేసు ఫైల్ చేసి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటానని సోషల్ మీడియా లో పోస్టు చేయడంతో గుడికుంట భూమి విషయంలో అసలు ఏం జరుగుందనేది చర్చనీయాంశంగా మారింది. తెలిసిన వివరాల ప్రకారం.., జవహర నగర్ గ్రామశివారులో గుడికుంట సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నెం. 359/1 లో మొత్తం సుమారు 15 ఎకరాలు ఉండగా 11 ఎకరాలు 38 గుంటలు నీటిపారుదల శాఖ వారు కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్నారు. అదే సర్వే నెంబర్‌లో మిగిలిన భూమిలో 2 ఎకరాలు 36 గుంటలు లేతాకుల రఘుపతి రెడ్డి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు సమాచారం. కొనుగోలు చేసిన వ్యక్తి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న భూమిలో గత మూడు నెలల క్రితం మట్టి పోసి భూమిని చదును చేసి, అందులో బోరు వేస్తుండగా గ్రామానికి చెందిన గుడికుంట ఆయకట్టు రైతులు, కొంత మంది గ్రామస్థులు పనులను అడ్డుకొని, బోరు వేయకుండా నిలిపివేశారు. గుడికుంట శిఖం భూమిని కబ్జా చేస్తున్నారని రెవెన్యూ, ఐబి శాఖల అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనితో స్పందించిన రెవెన్యూ అధికారులు, ఐబి అధికారులు జాయింట్ సర్వే చేసి మట్టిపోసిన భూమి కుంట శిఖంలోనే ఉందని పేర్కొంటూ హద్దులు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో తాను కొనుగోలు చేసిన భూమిని రెవెన్యూ శాఖ వారు ధరణిలో రిజిస్ట్రేషన్ చేసి తనకు హక్కులు కల్పించారని, గ్రామానికి చెందిన కొంత మంది రైతులు, ఐబి శాఖకు చెందిన వారు తనను ఇబ్బందికి గురిచేస్తున్నారని, భూమి యజమాని రఘుపతి రెడ్డి తన దగ్గరున్న ఆధారాలతో కోర్టుకు వెళ్ళారు. కొద్ది రోజుల తరువాత తిరిగి అదే భూమిలో మళ్లీ భూమి అభివృద్ధి పనులు చేపడుతుండగా రైతులు వెంకటాపూర్ తహసీల్దార్‌కు, ములుగు అడిషనల్ కలెక్టర్ లకు ఫిర్యాదు చేశారు. దీనితో ఐబి ఈఈ గుడికుంట భూమి వద్దకు చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన కొంత మంది తనను ములుగు హరిత హోటల్‌లో కలిసి రూ. 10 లక్షలు ఇస్తే మీకు అడ్డురామని, డబ్బులకు డిమాండ్ చేస్తున్నారని, దీనికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశారు. కాగా రైతుల ఫిర్యాదు మేరకు గుడికుంట శిఖం భూమిని సర్వే చేసి బౌండరీలను ఏర్పాటు చేసి, నీటిపారుదల శాఖకు అప్పగించామని రెవెన్యూ అధికారులు తెలుపగా, ఐబి అధికారులు మాత్రం శిఖం భూమిలో కబ్జా జరిగితే ఊరుకోబోమని, అభివృద్ధి పనులు జరుగనీయమని, శిఖం భూమిని కాపాడే భాధ్యత మాపై ఉందని పేర్కొంటున్నారు.

# చేపల కోసం చెరువు నీరు వృథా





(మొదటి పేజీ తరువాయి..)



ప్రధానంగా అడవి జంతువులకు అత్యవసరం. అనేక గ్రామాలోని రైతులకు, గొర్లకాపరులకు ఈ చెరువే అధారం. అటువంటి ఈ చెరువు నీరు వృథా అవుతున్నా పట్టించుకునే నాధుడే లేడు. కాకతీయుల కాలంలో నిర్మించిన బయ్యారం పెద్దచెరువు నాటి నుండి నేటివరకు ప్రకృతిపై అధారపడి ఉంది. ఈ పెద్దచెరువును 1997లో మీడియం ప్రాజెక్టుగా గుర్తించినా, ఈ చెరువు బాగుకోసం నేటి వరకు ఒక్కపైసా కూడా ఖర్చుచేసింది లేదు. బయ్యారం, గార్ల మండలాలకు ఈ చెరువే జీవనాధారం. దాదాపు 20వేల ఎకరాలు సాగుకు నీరు ఇస్తుంది ఈ చెరువు. ఎక్కడ చెరువు నిండకపోయినా ఈ చెరువు ముందుగానే అలుగుపోస్తుంది. ఒకపంటకు గ్యారంటి ఇస్తుంది. కొత్తనీరు వచ్చే వరకు ఈ చెరువులో 8 నుండి 9అడుగుల నీరు ఉంటుంది. దీంతో ఈ ప్రాంతంలోని పశుపక్షాదులకు నీటి కొరత ఉండదు. కాగా ఈ నీటిని ఇరిగేషన్ శాఖ అధికారులు కొందరు ప్రజాప్రతినిధులు చేపలవాళ్లతో కుమ్మకై చెరువులోని నీరును ఎవరి అనుమతీ లేకుండానే వారంరోజులుగా తూమును ఓపెన్ చెయ్యడంతో వృథాగా నీరుపోతున్నది. కేవలం చేపలు పట్టుకోవడం కోసమే చెరువులోని నీటిని బైటకు వదులుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా అడవి జంతువులకు అత్యవసరం. అనేక గ్రామాలోని రైతులకు, గొర్లకాపరులకు ఈ చెరువే అధారం. దాదాపు మండలాని ఈ చెరువు నీరే ఆధారంగా ఉంటే ఈ చెరువులోని నీటిని ఎలా బైటకు తీస్తారు అనేది ప్రజలప్రశ్న .చేపలు పట్టకపోతే ఏమైనా కొంపలు మునుగుతాయా? ఎందుకు తూములు తెరిచినట్లు ఎవ్వరిప్రయోజనం కోసం.కేవలం కొందరు ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కు కావడంవల్లనే సాధ్యమైందనేది ప్రజల అనుమానం. జిల్లా కేంద్రానికేవలం 15కిలోమీటర్ల దూరంలోనే ఈ పెద్దచెరువు ఉంది. వారం రోజులుగా యదేచ్ఛగా వృదాగా నీరు పోతున్నా, ఎందుకు పట్టించుకోవడంలేదు.అంటే వారి అనుమతికూడా ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి 9అడుగుల నీరు ఇప్పుడు 5అడుగులకు చేరింది అంటే 4అడుగుల నీరు వృద్దానే పోయింది.వృద్దాగా నీరుపోవడానికి కారకులైనా అదికారులపై చర్యలుతీసుకుని భవిష్యత్తులో ఈలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

# భూములు కోల్పోతున్న రైతులు

(మొదటి పేజీ తరువాయి..)

తెర వెనుక నడుస్తున్న ఈ కుట్ర దేవాదాయ శాఖ ఈవోతో వెలుగులోకి వచ్చింది. గద్దెల వెనుక ఎండోమెంట్ డైనింగ్ హాల్‌లో వారం రోజుల క్రితం పూజారులకు, దేవాదాయ శాఖ అధికారులకు సమావేశం జరిగింది. రెండవ దఫాలో ఈ విషయంపై కలెక్టర్, ఐటిడిఏ పీవోలను కలిసి గిరిజనులు, పూజారులు వినతిపత్రాలు సమర్పించారు. కలెక్టర్ కానీ, ఐటిడిఏ పీవో కానీ ఏమీ హామీలు ఇవ్వలేదు. దీనిలోనే రహస్యం దాగుంది. ఈ విషయాన్ని పూజారులు, గిరిజనులు పసిగట్టలేకపోయారని అనుకుంటున్నారు. తెర వెనుక అదికారుల్లో విషయంపై దాచి ఉంచారని ఆరోపణలు వస్తున్నాయి.

**గిరిజనులు ఆందోళనకు ఎవ్వరి మద్దతు లేనట్లేనా ..**

అనేక సందేహాలు తెరపైకి వస్తున్న క్రమంలో చేజారి పోతున్న భూముల విషయంపై అధికార పక్షానికి చెందిన పూజారులు ఎవ్వరూ కూడా మద్దతు లేనట్లేనా అనే అనుమానాలు వస్తున్నాయి. అంతేకాకుండా ఈ విషయంలో పెద్ద ఎత్తున రగడగా మారి లొల్లికి మోపైంది. జిల్లా కేంద్రంలోనే మేడారం రైతులు పూజారులతో కలిసి ఆర్డీవో నిర్వహించిన సమావేశంలో ఓ పక్క ప్రజాప్రతినిధులు మాట్లాడకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. ప్రభుత్వాలు ఈ రోజు ఉంటాయి. ఐదేండ్ల తరువాత కనుమరుగైన సందర్భాలు లేకపోలేదు. కానీ ఈ పాలకపక్షంలో ఉన్నామని స్థానిక గిరిజనులు, పాలకపక్షానికి చెందిన ఓ ముగ్గురు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి ఉండకుండా అధికారులతో ఉండడం చూసిన వారంతా ముక్కున వ్రేలేసుకుంటున్నారు. అయ్యోపాపం అని రైతుల పక్షాన మాట్లాడకుండా అధికారులతో మాట్లాడడం సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చేసే నిర్వాకం దౌర్జన్యకరంగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. రైతుల వైపున తాము ఉంటే తమ పదవులు పోతాయని అంతర్మదనం చెందిన వాళ్ల సమావేశంలో ఆర్డివో పక్కన కూర్చొని మాట్లాడడం ఏమీ బాగలేదని అంటున్నారు.

**కాకతీయుల వలెనే ప్రభుత్వ వ్యవహారం**

11వ శతాబ్ధంలో కాకతీయరాజులు మేడారంపై దౌర్జన్యం చేసి దండయాత్ర చేసినట్లుగానే ప్రభుత్వం వ్యవహారం దౌర్జన్యకరంగా ఉందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. మేడారంతో పాటు చుట్టు పక్కల గ్రామాలలోని గిరిజనులకు చెందిన భూములను ఆక్రమించుకుని వాటిలో విడిది గృహాలు నిర్మించాలని భూములు లాక్కోవడం చర్చనీయాంశంగా మారింది. గద్దెల వెనుక ముందు గల భూములే కాకుండా గద్దెలకు 100 మీటర్ల దూరంలోని భూములను కూడా అష్టగతం చేసుకుని రెవెన్యూ అధికారులు ఫైల్ సిద్ధం చేయడంపై సర్వత్రా ఆందోళన చెందుతున్నారు. కాకతీయ రాజులు భూమి శిస్తు చెల్లించాలని, లేకుండా మీ భూములు ఆక్రమించుకుంటామని దండయాత్ర చేసిన విధంగానే కేసిఆర్ ప్రభుత్వం మేడారం గిరిజనులపై ఆర్డివోను ఉసిగొలిపి తెరచాటు రాజకీయం చేస్తూ తమ భూములు లాక్కోవడం గిరిజనుల పొట్టగొట్టడమే అవుతుందని అన్నారు.





## విత్తనాల స్టాక్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని విత్తనాలు దుకాణాలను జిల్లా టాస్క్‌ఫోర్ట్ బృందం లాల్‌ఛంద్, జిల్లా వ్యవసాయాధికారి దీపక్, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, సీడ్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా గుప్తా ఎంటర్‌ప్రైజెస్, రామ్‌సాయి అగ్రోస్ దుకాణాలను తనిఖీ చేసి ఇన్వాయిస్, స్టాక్స్ రిజిష్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మిర్చి, పత్తి రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి విధిగా బిల్లు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం ఆమోదిత లైసెన్సుడు డీలర్‌ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి అగ్రికల్చర్, పోలీసు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసి, ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా ఇందులో భాగంగానే విత్తన షాపులను, గోడౌన్‌లను తనిఖీ చేశారు. ఈ వానాకాలం సీజన్ ముగిసేంతవరకు విత్తన దుకాణాలపై తనిఖీలు యద్ధేశ్చగా ఉంటాయని తెలిపారు. దీనికి గాను మండల, జిల్లా స్థాయిలలో పలు టీంలను రంగంలోకి దింపారు.

# విద్యుద్ఘాతంతో యువకుడి మృతి

## ప్రాణం తీసిన చేపలవేట సరదా

**గూడూరు, మే 27, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన బానోతు ప్రవీణ్ (28) అనే యువకుడు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. చేపల వేట కోసమని వెళ్లిన సందర్భంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఏపూరు గ్రామానికి చెందిన ప్రవీణ్, తన మిత్రుడైన అదే గ్రామానికి చెందిన వాంకుడోతు మురారితో కలిసి అప్పుడప్పుడు చేపలు పట్టేందుకు వెళ్లే క్రమంలో శనివారం కూడా చకృతండా సమీపంలోని పాకాల వాగు చెక్‌డ్యాం ప్రాంతంలో చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే విద్యుత్ తీగలు ఉపయోగించి చేపలు వేటాడుతున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురైన ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఒడ్డున ఉన్న మురారి క్షేమంగా బయటపడ్డాడని తెలిపారు. విశయం తెలుసుకున్న పోలీసులు, విద్యుత్‌శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించినట్లు తెలిసింది. ప్రవీణ్ మృతదేహాన్ని గూడూరులోని



పోస్టుమార్టం గదిలో భద్రపరిచారు. మృతుడి తల్లిదండ్రులు తమ కుమారుడిది అనుమానాస్పద మృతిగా ఉందని ఆరోపిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో శనివారం రాత్రి వరకు ఈ సంఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు అందిన తర్వాత కేసు నమోదు చేస్తామని తెలిపారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ జెడ్పీటీసి మృతి

**కేసముద్రం, మే 27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల మాజీ జెడ్పీటీసి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి సోదరుడు వేం పురుషోత ్తం రెడ్డి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో



మృతి చెందిన సంఘటన మండలంలో విషాదం నింపింది. నర్సంపేట-వరంగల్ మార్గంలోని గంగదేవిపెల్లి సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న కారును ఆర్టీసి బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఆయన తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. 2004లో కేసముద్రం జెడ్పీటీసిగా ఎన్నికైన పురుషోత్తం రెడ్డి ఐదేళ్లపాటు మండల ప్రజలకు తన సేవలందించారు. పురుషోత్తం రెడ్డి మృతి పట్ల పలువురు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం

## చేనుకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన నారెడ్ల లక్ష్మి నర్సయ్య రైతు చేనుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. బాధితుడు లక్ష్మీ నర్సయ్య వివరాల ప్రకారం తమ కుటుంబ సభ్యులు చెను వద్ద పని ముగించుకొని మధ్యాహ్నం సమయంలో ఇంటికి వ్చన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తమ చేనుకు నిప్పు అంటింరని అన్నారు. దీనితో తన చెనులో ఉన్న రెండు ఎకరాలకు సరిపడా డ్రిప్ పైపులు, పివిసి పైపులు, కరెంటు వైర్లు, ఇతర వ్యవసాయ సామగ్రి కాలి బూడిద అయ్యిందని తన బాధను వెళ్ళబుచ్చారు. దీనితో తనకు రూ.50వేలు నష్టం జరిగిందని అన్నారు. కక్ష్య పురితంగా కావాలని తన చేనుకు నిప్పు పెట్టారని, పోయిన సంవత్సరం కూడా వ్యవసాయ సామాగ్రి కాలిపోవడం వల్ల ఆర్థికంగా చాలా నష్టపోయనాని అన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

రాజన్నపేట గ్రామానికి చెందిన తురం రామకృష్ణ(23) అనే యువకుడు చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ వద్ద గల గోదావరిలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఎక్స్‌ప్రెస్ రైలుబోగిలో పొగలు

**గార్ల, మే27 ప్రభాతవార్త:**



దిగువలైన్‌పై త్రివేండ్రం వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుబోగి నుండి అకస్మాత్తుగా పొగలు వ్యాపించడంతో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అరగంటపాటు నిలిచిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హజరత్ నిజాముద్దిన్ నుండి త్రీవేండ్రం వెళ్తున్న బండినెంబర్ 12644లోని బి-2కోచ్‌లో బ్యాటరీలో సాంకేతిక లోపంతో రాంపురం పాఖాలబ్రిడ్జి సమీపంలో రాగానే ఒక్కసారిగా పొగలు రావడంతో డ్రైవర్‌విషయాన్ని గమనించి అప్రమత్తమై స్థానిక స్టేషన్ సమీపంలో రైలును నిలిపివేడం జరిగింది. దీంతో ఎంజరిగిపోతుందో అని భయాఆందోళనతో ప్రయాణికులు రైలుదిగి పరుగులు తీసినట్లు తెలిపారు. జరిగిన సాంకేతిక లోపాన్ని తెలుసుకొని సరిచేయడం, పొగలు ఆగిపోవడం, ఎవరికి ఎటువంటి అపాయం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

## విఓఏలకు కాంగ్రేస్‌పార్టి అండగా నిలుస్తుంది

**గార్ల, మే27 ప్రభాతవార్త:**

విఓఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు చేపట్టిన సమ్మెకు కాంగ్రేస్‌పార్టి అండగా నిలుస్తుందని మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆద్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 41రోజలకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన సమ్మె శిభిరాన్ని సందర్శించి మాట్లాడుతు తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్న విఓఏలకు వేతనం 26వేలకు పెంచి ఉద్యోగభద్రత కల్పించాలని, 10లక్షల సాధ్రారణ భీమా, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, సుందర్, గుడిమట్టు నవీన్, బిఆర్ఎస్పినాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, సంఘం విఓఏలు, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మల్లన్నగండి రిజర్వాయర్‌లో పడి బీటెక్ విద్యార్థి మృతి

**చిల్పూర్, మే27 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలంలోని గార్లగడ్డ తండా శివారు మల్లన్నగండి రిజర్వాయర్ చూడడానికి వచ్చి సరదాగా ముగ్గురు స్నేహితులు సంతోషంగా నీటిలోకి దిగి ఆడుతుండగా ముగ్గురికి ఈత రాకపోవడంతో రిజర్వాయర్‌లోకి దిగిన బీటెక్ విద్యార్థి శేఖర్ నీటమునిగి మృతిచెందాడు. మృతుడి స్వస్థలం దేవరుప్పుల మండలం ధర్మగడ్డతండాకు చెందిన వాడని, వరంగల్‌కిట్స్ కాలేజీలో సెకండ్ ఇయర్ విద్యార్థి అని తెలిపారు. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి మృతువాత పడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త**



ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన వ్యక్తి ఏమితోచని స్థితిలో రైలు క్రింద పడి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి దీనగాథ ఇది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గుడి మహేశ్వరం గ్రామానికి చెందిన బట్టు యాదగిరి 40 తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ పోషించుకునేవాడు. ఇటీవల కాలంలో స్వతహాగా ట్రాక్టర్ కొనుగోలు చేసి ఆర్థికంగా చితికి పోయాడు. పంటల్లో దిగుబడి రాకపోగా ట్రాక్టర్ కోసం తెచ్చిన అప్పు తిరిగి ఎలా తీర్చాలో తెలియని పరిస్థితుల్లో తనకు చావే శరణ్యం అంటూ వరంగల్ సమీపంలోని ధర్మారం రైల్వే గేట్ సమీపంలో రైలు పట్టాపై ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. యాదగిరి గ్రామంలో అందరితో కలిసి ఉండేవాడని తలలో నాలికలా మెదిలే యాదగిరి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలువడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందారు. గుడి మహేశ్వరంలో రైతులకు అండదండగా ఉండే యాదగిరి ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదంలో మునిగింది. ఈ సంఘటన ధర్మారం సమీపంలో జరుగగా గుడిమహేశ్వరం గ్రామం శోకసముద్రంలో మునిగింది. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Paddy BPT 5204 & Paddy RP BIO 226 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 28.05.2023, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 12.06.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 12.06.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/
Date: 27.05.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జక్కు రాకేష్



**కాటారం, మే 27, ప్రభాతవార్త**

మండలంలోని గంగారం గ్రామంలో చీర్ల వీరరెడ్డి ఇటీవలే మృతి చెందగా దశదిన కర్మలో భాగంగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకుష్ పరామర్శించారు. అదేవిధంగా దామెరకుంట గ్రామంలో విలేఖరి కాయిత తిరుపతి తండ్రి రాజయ్య, అల్లాడి రాజయ్య సోదరిమణీ సౌందర్యలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈపరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఎంపిటీసీ రవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కాయిత విఠల్, దామెరకుంట మాజీ సర్పంచ్ సమ్మయ్య, పి.సమ్మయ్య, రేవెల్లి నాగరాజు, అంజి, రాజు, శంకర్, సత్యం ఉన్నారు.

# పాలకుల కళ్లు తెరిపించేందుకు ప్రజాగర్జన సభ



**లక్ష్మీదేవిపల్లి, మే 27 – ప్రభాతవార్త:**

అనాదిగా గిరిజన, గిరిజనేతర పేదల సాగులో ఉన్న పోడు, అంబసత్రం, ప్రభుత్వ భూములపై హక్కు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని, హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. జూన్ 4న కొత్తగూడెం పట్టణంలో జరగనున్న ప్రజాగర్జన రాష్ట్ర స్థాయి బహిరంగ సభ ప్రచారంలో భాగంగా శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల, గట్టుమళ్ల, బంగారుచెలక, మైలారం, బొజ్జలగూడెం తదితర ఏజెన్సీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేదల కష్టాలు గుర్తించిన కమ్యూనిస్టు పార్టీలు అప్పటి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని సాధించిపెట్టాయని, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ పథకాలను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఈ ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, నునావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, రాజబాబు, కొమరం లలిత, కారం జనార్ధన్, జలీల్ పాషా, ప్రభు, పారుపర్తి రాజు, పడిగె చక్రపాణి, డేరంగుల సత్యం, దీటి గోపాల్, జోగు రామయ్య, వర్సా రామస్వామి, తేజావత్ లాలు, సపావత్ రవి, బానోత్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# జీవితంలో గెలుపు ఓటములు సహజం



**-మళ్ళీ ప్రయత్నించాలి కానీ నిరాశ చెందవద్దు ..**

**-ఏపీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:**

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా గెలవడానికి ప్రయత్నించాలని, అలాగే చదువు విషయంలో కూడా ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా అత్యధిక మార్కులతో పాస్ అవడానికి ప్రయత్నించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్జి ఆర్సీఓ(గురుకులం), డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ విద్యార్థినిలకు సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి వన్ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థినిలకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామ్ నేషన్ సమ్మర్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, చదువుపట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందుకు విద్యార్థినిలు పదవ తరగతిలో ఫెయిల్ అయినందుకు నిరుత్సాహ పడుకుండా ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవ్వడానికి బాగా శ్రమించాలని, అందుకు కావలసిన మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. పరీక్షలు అంటే విద్యార్థినిలు ఎటువంటి భయాలను దరిదాపున రానివ్వకూడదని, సబ్జెక్టు టీచర్లు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధగా విని క్లాస్ అయిపోగానే మరల ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో దానిని మరల మననం చేసుకొని పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని, సమ్మర్ క్యాంపులో శిక్షన తీసుకుంటున్న విద్యార్థినిలకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్, గ్రాఫ్ షీట్స్ అందిచాలని, వీరికి ప్రత్యేకమైన మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు మాత్రం బాగా చదువుకొని ఈ విద్యా సంవత్సరం వృధా చేయకుండా పదో తరగతి పాస్ అయి ఇంటర్మీడియట్‌లోకి ప్రవేశాలు పొందాలని ఆయన అన్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు 3 ఏటీడీఓల పరిధిలో ఆరు సెంటరలలో ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, బాలురు, బాలికలు కలిపి 530 మందికి శిక్షణ ఇస్తున్నామని, ఈనెల 17 నుండి వచ్చేనెల 22వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులు నడుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నర్సింగరావు, హెచ్ఎం నాగమణి, సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## రైతు బంధు దరఖాస్తుకు అవకాశం

**మహాముత్తారం, మే 27, ప్రభాతవార్త**

కొత్త పట్టాదారు పాసు పుస్తకం వచ్చి రైతుబంధుకు దరఖాస్తుకు చేయకుండా ఉన్నవారు కానీ, గతంలో తెలంగాణ పాస్ పుస్తకం వచ్చి ఇంకా రైతుబంధుకు దరఖాస్తు చేయకుండా ఉన్నవారు ప్రస్తుతం రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున రైతులు ఆధార్, పట్టాపాస్ పుస్తకం, బ్యాంక్ బుక్ కాఫీలతో గ్రామ సమీపంలోని రైతు వేదికలో సంబంధిత ఏఈఓని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సతీష్ కోరారు.

## నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

**-బిఆర్ఎస్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి**

**రేగొండ, మే 27, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులరు నేడు రేగోండ మండలకేంద్రంలోని ఎస్ఎల్ ఫంక్షన్ హాల్లో జరుగబోయే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని స్థానిక బిఆర్ఎస్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి పిలుపునిచ్చారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిధులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ ఛైర్ ఫర్సన్ గండ్ర జ్యోతి పాల్గొననున్నట్లు తెలిపారు. కావున సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అను బంధ సంఘ నాయకులు అధిక సంఖ్యలోతరలిరావాలని పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కల్వచర్ల రాజు

**మహాముత్తారం, మే 27, ప్రభాతవార్త**



మండలంలోని యామ న పల్లి గ్రామంలో రత్నం చిరంజీవి-రమ్యకృష్ణ వివాహ వేడుకల్లో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు కల్వచర్ల రాజు పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించారు. వారితో పాటు గ్రామ శాఖ అధ్యక్షుడు అట్టెం చంద్రయ్య, సమ్మయ్య, పున్నం చందర్ తదితరులు ఉన్నారు.

## ట్రస్ట్ బోర్డు కార్యదర్శిగా దబ్బెట మహేష్

**కాటారం, మే 27, ప్రభాతవార్త**



మున్నూరు కాపు సంఘం కాళేశ్వర నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శిగా మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన, గ్రావిటీ జూనియర్ కళశాల కరస్పాండెంట్ దబ్బెట మహేష్ నియమకం అయినట్లు శనివారం తెలిపారు. ఈమేరకు దబ్బెట మహేష్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

# ప్రశాంతంగా టీఎస్ఐసెట్ ప్రవేశ పరీక్ష



**ఎడ్యుకేషన్ కేయూ, మే27 ప్రభాతవార్త :** 2023-24 విద్యాసంవత్సరానికి ఎంబీఎ/ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్-2023 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష రెండవరోజు పరీక్షా పత్రం సెట్, పాస్వర్డ్‌ను టీఎస్ఐసెట్ 2023చైర్మన్, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విశ్వవిద్యాలయంలోని టీఎస్ ఐసెట్ 2023 కార్యాలయంలో విడుదల చేశారు. రెండవరోజు నాలుగు సెషన్‌లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎంపికచేసిన 20ప్రాంతీయ కేంద్రాల్లో మొత్తం 75925మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా 70900 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 93.38 శాతం హాజరు నమోదు అయ్యింది. మొత్తం మీద రెండు రోజుల పరీక్షలు ప్రశాంతంగా జరిగి నట్లు కన్వీనర్ ఆచార్య వరలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

2023- 24విద్యాసంవత్సరానికి ఎంబీఎ/ఎంసీఎ కోర్సు లలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్ 2023 ప్రవేశ పరీక్ష రెండు రోజుల వరంగల్, నర్సంపేట ప్రాంతీయ కేంద్రాల్లో 9013మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకోగా, 8395ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. 93శాతం హాజరు నమోదు అయ్యిందని కన్వీనర్ ఆచ్యా వరలక్ష్మీ తెలిపారు.



## గోపనపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎంఆర్వో

**పర్వతగిరి, మే 27, ప్రభాతవార్త** గోపనపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్వతగిరి ఎంఆర్వో కోమ్లి, ఎస్ఐ దేవేందర్ సందర్శించారు. రైస్ మిల్లర్ల అవినీతి చర్యలు అరికట్టడానికి సకాలంలో లారీలు వచ్చి దాన్యము తరలించుట పండించిన పంటలో కోత లేకుండా అవకతకలకు ఆపిపై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు పరిష్కరించేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, వార్డు మెంబర్ అన్నయ్యా, సెంటర్ ఇంచార్జి వెంకటయ్యా, సెక్రటరీ సదానందం, కారొబోబర్ రాజు, రైతులు బెల్లంకుమార్, బోయిని ఐయ్య పాల్గొన్నారు.

# గొప్ప పూర్వవిద్యార్థులను కలిగిన యూనివర్శిటీ కేయూ




**ఎడ్యుకేషన్ కేయూ, మే27 ప్రభాతవార్త :** గొప్పనైన పూర్వవిద్యార్థులు కలిగిన యూనివర్శిటీ కాకతీయ యూనివర్శిటీ అని మూడురోజుల న్యాక్ బృంద పర్యటన పూరనఇత సందర్భంగా పీర్ టీం చైర్మన్ ఆచార్య సుగం ఆనంద్ విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహించిన ఎగ్జిట్ మీటింగ్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌కు రిపోర్టు సమర్పిస్తూ తెలియచేశారు. ఉన్నత విద్యలో విస్తృతమైన మార్పులు రాబోతున్న తరుణంలో విశ్వవిద్యాలయాల పాత్ర చాలా ఉందన్నారు. ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతుందన్నారు. మనుగడ సాధించాలంటే మన సేవలను బలాలను బహిరంగ పరచాలని అన్నారు. మూడవ రోజున కాకతీయ విశ్వవిద్యాలయ వివిధ విభాగాలతోపాటు కామన్ ఫెసిలిటీస్ ఇతర వసతులు పరిశీలించారు. విభాగాధి పతులతో సమావేశం నిర్వహించారు. చివరి ఘట్టం ఎగ్జిట్ మీటింగ్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పీర్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై పీర్‌టీమ్ సభ్యులతోపాటు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఐక్యూఏసీ డైరెక్టర్ ఆచార్య ఎస్.నరసింహాచారి ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు చేపట్టాలని ధర్నా



**పర్వతగిరి, మే 27, ప్రభాతవార్త** ధాన్యం కొనుగోలు చేపట్టాలని మండలంలోని సోమరం జమాల్‌పురం గ్రామల కొనుగోలు కేంద్రం వద్ద కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు శనివారం ధర్నా నిర్వహించారు.ధాన్యం తగలబెట్టి నిరసన చేశారు.ఈ సందర్భంగా దేవేందర్ రావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రమేష్ ఇదే మండలానికి చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కాక రైతులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసి రెండున్నర నెలలు గడుస్తున్న నేటికీ కాంటాలు కావడంలేదని,కాంటాలు పెట్టిన ధాన్యాన్ని సైతం తరలించడానికి లారీలు అందుబాటులో లేవని మండిపడ్డారు.మిల్లర్లు తరుగు తాలు పేరుతో క్వింటాకు 7 కిలోల వరకు తగ్గిస్తున్నారని ధ్వజమెత్తారు.వెంటనే మండలంలోని ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్నాన్ని కొనుగోలు చేసి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.ధర్నాతో ఇరుపక్కల వాహనాలు స్తంభించిపోయాయి. ధర్నా విసయం తెలుసుకున్న తాసీల్దార్ అజ్మీరా కోమి, ఎస్సై దేవేందర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని నాయకులతో మాట్లాడారు.ధాన్యం కొనుగోలు చేపట్టి వెనువేంటనే తరలిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం చౌటపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు.పర్వతగిరి సీఐ శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోమరం గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్యా, నాయకులు దేవేందర్ రావు, శంకర్, రైతులు పాల్గొన్నారు.




## అమ్మకం దారుల నుండి టెండర్ల ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త:** 2023-24 విద్యాసంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల స్కూల్స్, హాస్టల్స్‌కు అవసరమైన కోడిగుడ్లు, కూరగాయాలు, అరటి పండ్లు, చికెన్, పాలు(టెట్రా) సరఫరా చేయుటకు ఆసక్తి గల అమ్మకం దారుల నుండి షీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. డిడి(టీడబ్ల్యూ) భద్రాచలం వారి పేరున డిడి ద్వారా ఎస్‌బిఐ బ్యాంకులో రూ.2వేలు టెండర్ ఫారం ధర, కూరగాయాలు రూ.40వేలు, పండ్లు రూ.25వేలు, గుడ్లు రూ.45వేలు, స్కిన్లెస్ చికెన్ రూ.40వేలు, పాలు(టెట్రా) రూ.40వేలు, డిపాజిట్ చెల్లించి ఈనెల 29 నుండి వచ్చేనెల మూడో తేదీ వరకు టెండర్ ఫారంలు డిడి(టిడబ్ల్యూ) భద్రాచలం కార్యాలయంలో పొందవచ్చునని, ఎస్సీ, ఎస్టీ సరఫరాదారులకు ధరావత్ డిపాజిట్లు 40 శాతం రాయితీ కలదని, వచ్చే నెల మూడో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్ ఫారాలు సమర్పించాలని ఆయన అన్నారు. పాన్ కార్డు, టిన్ కార్డు, నెంబర్లు సొంత దుకాణం, బ్యాంకు ఖాతా కలిగి భద్రాద్రి జిల్లాకు చెందినవారై ఉండాలని, వచ్చే నెల ఎనిమిదో తేదీ ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్స్ తెరిచి ప్రాజెక్ట్ అధికారి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ఐటీడీఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.సవిత



**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిగా(డీప్యూటీ డైరెక్టర్) బాధ్యతలు చేపట్టిన ఎం.సవిత శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రును తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఆమెను అభినందిస్తూ అంగన్వాడీ సెంటర్లు సెలవులు ముగియగానే మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలోని అంగన్వాడీ సెంటర్లలో చదువుతున్న చిన్నారులకు సమయాన ుకూలంగా న్యూట్రిషన్ అందించాలని, గర్భిణీలకు బాలామృతం ఖచ్చితంగా అమలు అయ్యేటట్లు చూడాలని, రక్తహీనత కలిగిన చిన్నారులను గుర్తించి తప్పనిసరిగా వారికి పౌష్టికాహారం అందించాలని, సిబ్బంది సమయానుకూలంగా విధులు నిర్వహించేలా చూడాలని, అంగన్వాడీ సెంటర్ల పర్య వేక్షణ ప్రతి రోజు చే స్తూ ఉ ండా లని, పీఓ ఆమెకు సూచించారు.

## దుబాయ్‌లో చిన్నారి ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, మే 27 - ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ తెలంగాణ కల్చరల్ అవార్డ్స్ 2023 కార్యక్రమం ఈ నెల 14వ తేదీన దుబాయ్‌లో జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ నృత్య కళాకారిణి డాక్టర్ సీతాప్రసాద్‌కు చెందిన శ్రీ దుర్గాసాయి నృత్య నికేతన్‌కు చెందిన 17 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనపర్చారు. అందులో 7 నుంచి 10 సంవత్సరాల విభాగంలో చిన్నారి సమంత రామ్ మొదటి బహుమతిని గెలుచుకుంది. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, క్రీడలు, ఆబ్కారి శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా చిన్నారి అవార్డును అందుకుంది.

# నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం చేపట్టాలి

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త

నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బాల్నే జగన్ అన్నారు. నేషనల్ హైవే 365 రోడ్డుకు అనుకొని నిబంధనలకు విరుద్ధముగా ఇంటి నిర్మాణం గూర్చి పురపాలక సంఘం ఇన్చార్జి మేనేజర్ శేఖర్ మరియు సానిటేషన్ ఎస్ఐ నాగరాజ్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. నర్సంపేట పట్టణ బిజెపి పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని నేషనల్ హైవే 365 జాతీయ రహదారికి ఆనుకొని అరవింద థియేటర్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధముగా అధికార పార్టీకి చెందిన నాయకుడు కరివేదుల వెంకట్ రెడ్డి అను తను భవన నిర్మాణం చేయుచున్నాడు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే జాతీయ రహదారికి



నిబంధన ప్రకారం సెట్ బ్యాక్ ఐ నిర్మాణం చేయవలసి ఉండగా అదేమీ తనకు వర్తించనట్లు ఇంటి యజమాని వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధముగా ఇంటి నిర్మాణం 5 ఫీట్ ముందుకు జరిగి నిర్మాణం చేస్తున్న ఇంటి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బాల్నే జగన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా అసైన్డ్ భూములలో నిర్మాణం అవుతున్న అక్రమ కట్టడాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సర్వే నెంబర్ 111, 702, 813 లలో గల భూములను పొట్లుగా చేసి విక్రయాలు జరుపుతున్న వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని నర్సంపేట పట్టణ బిజెపి కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంజాల రాము, నర్సంపేట పట్టణ యువ మోర్చా నాయకులు గూడూరు సందీప్, జూలూరి మహేష్ గౌడ్, సీనియర్ నాయకుడు కూనమల్ల పృథ్వీరాజ్, చీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు అండగా నిలబడుదాం



దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త

ఢిల్లీలో మహిళా మల్లయోధుల పోరాటానికి అండగా నిలబడాలని పివోడబ్ల్యు స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం పీవోడబ్ల్యు స్త్రీ సంఘటన ప్రగతి శీలయువజన సంఘం తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు వేదింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్‌బూషన్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. గత నెల 23 నుంచి ఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర సాగుతున్న ఆందోళనకు మద్దతుగా తిమ్మంపేట గ్రామంలో ధర్నా చేశారు. బేటి బచావో బేటి పడావో అనే నినాదం ఇచ్చే ప్రధాని మహిళలకు ఎక్కడ రక్షణ కల్పిస్తున్నాడన్నారు. బంగారు పథకాలు సాధించిన మహిళ మల్లయోధులను లైంగికంగా వేదించిన వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భూమ అశోక్, కూనూరు సతీష్‌కుమార్, శివరాత్రి కుమార్, నల్లగొండ రాజ్‌కుమార్, చిరంజీవి, శ్రీరాముల ప్రశాంత్, కుమారస్వామి, దేవేంద్ర శోభ, బాషబోయిన అనిత, గంగరబోయిన విజయ, మేక సుజాత, భూమ కవిత, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

నల్లబెల్లి, మే 27, ప్రభాతవార్త

గత 40 రోజుల నుండి అన్నదాతలు పండించిన వరి ధాన్యం, మొక్కజొన్నను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తూ అన్నదాతలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని శనిగరం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా తంటాలు పడుతుంటే పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క అకాల వర్షాలతో పంట తడిసి పోతుంటే మరోపక్క కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లర్లు కుమ్మక్కై మూడు కిలోల నుండి నాలుగు కిలోల వరకు తరుగు పేరుతో దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇటు మిల్లర్లు, అటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పెట్టే ఇబ్బందులతో అన్నదాతలు సతమతం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. వారం రోజుల లోపు ధాన్యాన్ని చివరి గింజ వరకు రైతులకు ఇబ్బంది లేకుండా, ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేని పక్షంలో అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఇస్తారి శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, కిసాన్ సెల్



అధ్యక్షుడు ఎడాకుల సంపత్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు చెల్పూరి జ్యోతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

కన్నతండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో శనివారం నెలకొంది. కాలనీకి చెందిన పైన నదానందం శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. కుమారులు లేకపోవడంతో పెద్దకుమార్తె నందిని తలకొరవి పెట్టి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఈమెకు తోడుగా కాలని పెద్దలు, స్థానికులు తరలివచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

### ఎస్ఐ చేయూత..

కాగా బాధిత కుటుంబానికి ఎస్ఐ మహేందర్ చేయూనందించారు. పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి దహన సంస్కారాల్లో సహాయం అందించి సమాధి తీయుటకు సొంత ఖర్చులతోనే జెసిబి యంత్రాన్ని తెప్పించారు. సహకారం అందించిన ఎస్ఐకి కాలనీ వాసులు బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కొంకటి రవి, సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు, నర్సెట్ల సాంబయ్య, సాదు నర్సింగరావు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన మండల కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

జన సేన పార్టీ నూతన మండల కమిటిని శనివారం ఎంపిక చేశారు. అధ్యక్షులుగా భీమిడు సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పసునూరి నరేష్, రాజ్‌కోటి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గాండ్ల అరుణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరిగా కుండె నాగేంద్రకుమార్, ఆవుల శివరాజు, మాదారపు రాము, కార్యదర్శులుగా కర్నాల రణదీప్, బత్తిని సందీప్, సభ్యులుగా శ్రీకాంత్, రవికుమార్, శివకుమార్, భార్గవ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## పార్టీ భలోపేతం కోసమే నూతన కమిటీల ఏర్పాటు



నర్సంపేట, మే 27, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో జనసేనా పార్టీని భలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర కమిటి నాయకుల సూచన మేరకు నర్సంపేట నియోజకవర్గంలో అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేరుగు శివకోటి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కొత్త తరాన్ని తీసుకురావాలన్న ఆలోచనల రూపకల్పనే జనసేనా పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ లక్ష్యమని ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే జనసేనా పార్టీ లక్ష్యమని సామాన్యుల కోసం పీడిత ప్రజల పక్షాన గొంతెత్తడమే జనసేనా పార్టీ లక్ష్యమన్నారు. పార్టీ భలోపేతంలో భాగంగానే నర్సంపేట, ఖానాపూర్, నల్లబెల్లి, చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి మండలాల కమిటీలను ఎన్నుకున్నామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కమిటీలను పూర్తి స్థాయి కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు.

## సీఎం కప్‌పోటీలకు ఆకాష్ ఎంపిక



చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు మండలంలోని బోజర్వు గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి బానోతు ఆకాష్ ఎంపికైనట్లు ఎంపిడివో భారతి జిల్లి హైస్కూల్ పిఇటి సుధాకర్‌లు తెలిపారు. ఇటీవలే జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో వాలిబాల్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించిందన్నారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన అధికారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది దంపతులు



నల్లబెల్లి, మే 27, ప్రభాతవార్త

నల్లబెల్లి మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి తల్లి బానోతు కోమ్లి శనివారం మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్థానిక జడ్పీటిసి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న దంపతులు పరామర్శించారు. ముందుగా మృతదేహంపై పూలమాల వేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శవయాత్రలో ఎమ్మెల్యే పెద్ది పాల్గొన్నారు. వీరి వెంట ఎంపిపి ఊడుగుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి పాలెపు రాజేశ్వర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త

విద్యార్థుల నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలని ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు ఎల్ఇడి టీవీలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండాలని దగ్గర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలకు రూపాయలు రెండు లక్షల విలువ చేసే ఎల్ఇడి టీవీలను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎల్ఇడి టీవీలను అందజేస్తున్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, వీరభద్రయ్య, సత్యనారాయణ ఉన్నారు.




# అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి

**ధాన్యం కటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలి**

**కొనుగోలు సెంటర్ నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మక్కు**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి**



**ములుగు, మే 27, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు సెంటర్ల నిర్వాహకులు, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణారావు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్ శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆకాల వర్షాల కారణంగా నానా అవస్థలు పడిన రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళితే నానా కొర్రీలు పెట్టి రైతులను దోపిడి చేస్తున్నారని ఆయన తెలిపారు. కొనుగోలు సెంటర్లలో రైతులు తెచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేయకుండా సివిల్ సప్లై, లారీ అసోసియేషన్ వారు కల్లాల వద్దకు లారీలను పంపించడం లేదని సాకుతో కాంటాలు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యంకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 2060 లు, కాకుండా రూ. 1750 లు నుండి రూ. 1800 లకే కొనుగోలు చేస్తూ రైతులన మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. క్వింటాలుకు మూడు నుండి ఐదు కిలోల వరకు ధాన్యం కటింగ్ చేస్తున్నారని, హమాలీ డబ్బులు నేరుగా రైతుల నుండి వసూలు చేస్తున్నారని, ధాన్యాన్ని ట్రాక్టర్లలో నేరుగా మిల్లులకు రైతులే తీసుకెళ్లాలని షరతులు పెట్టి రైతులను నిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. లారీలు, ట్రాక్టర్లలో రైస్ మిల్లులకు తీసుకెళ్లిన ధాన్యం దిగుమతి చేసుకోకుండా రోజుల తరబడి ఉంటు కుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భాస్కర్ రెడ్డితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, నియోజకవర్గ నాయకులు భూక్య జవహర్ లాల్, పోరిక ఉత్తం కుమార్, శ్రీమంతుల రవీంద్రాచారి, చల్లూరి మహేందర్, దొంది రెడ్డి రాకేశ్ రెడ్డి, కొత్త సురేందర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడిన వ్యక్తికి తక్షణమే ఎక్స్ గ్రేషియా అందించాలి

**-హాస్పిటల్‌లో బాధితుణ్ణి పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధి బృందం**



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన మామిండ్ల సదానందం గౌడ్ తన విధి నిర్వహణలో భాగంగా ఈనెల 26న సాయంత్రం 5 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవాషత్తు చెట్టుపై పడగా, నడుముకు, కాళ్లకు చేతులకు తీవ్రంగా దెబ్బలు తగలడం జరిగింది. తోటి కుటుంబ సభ్యులు ములుగు ఏరియా హాస్పిటల్‌కు చేర్పించారు. బాధిత కుటుంబాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్‌లు మాట్లాడుతూ.. నిబంధనలు పక్కనపెట్టి తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికులకు, తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రమాదాలు జరగకుండా గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల అందరికి, సెప్టిమోకులు అందించాలని డిమాండ్ చేశారు. ఏమేరకు సంఘం ఆధ్వర్యంలో తక్షణమే సహాయం కోసం తాటి కార్పొరేషన్‌కు దరఖాస్తు చేయడం జరిగిందని రవి గౌడ్, సదయ్య గౌత్ అన్నారు.

## గోదావరి జలాలను లక్నవరం సరస్సుకు తరలించాలి

**-ఎమ్మెల్యే దనసరి సీతక్క**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** ములుగు జిల్లా అధ్యక్షులు, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ ఆధ్వర్యంలో జిల్లా మండల ముఖయ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి లక్నవరం సరస్సును ఆకస్మిక తనిఖీ చేసి, గోదావరి జలాలను సరస్సుకు తరలించాలని అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. లక్నవరం సరస్సు చాలా అందమైన సరస్సుఅని, చుట్టూ కొండలతో నిండైన జలాశయంతో అత్యంత రమణీయంగా ఉంటుందని, అందుకే సందర్శకులను నిత్యం ఆకట్టుకుంటూ ఎప్పుడు సందడి, సందడిగా ఆకర్షణీయంగా ఉండే లక్నవరం సరస్సు పూర్తిగా ఎండిపోయి, జలాశయం లేక దారుణమైన స్థితిలో ఉందని ఆమె అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మేల్కొని ఎన్నో వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తున్న పాకాల, రామప్ప, ఇంచిచెర్వుపల్లి, ఘనపురం, మల్లూరు, లక్నవరం సరస్సులకు గోదావరి జలాలను తరలించి రైతులను ఆదుకోవాలని, పర్యాటకుల కొరకు ఆకర్షనీయంగా తీర్చిదిద్ది ఆకట్టుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎల్‌డిఎం ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్, మహబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మార్క విజయ్, టీపీసీసీ కార్యదర్శి చల్లా నారాయణరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవించందర్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ఇరుసవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా, బొల్లు దేవేందర్, చిటమట రఘు, ఎండి.అఫ్సర్‌పాషా, మైల జయరాంరెడ్డి, వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్, బండి శ్రీనివాస్, రసపుత్ సీతారాంనాయక్, గాదరి కిషోర్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి, పులి సంపత్, ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ ఈసం రమ సురేష్, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ఉమ్మనేని రమేష్, చింతనిప్పుల బిక్షపతి, వంగ రవి, యూత్ మండల ఉపాధ్యక్షులు ఈసం అశోక్, ఎస్.కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలపై హోర్డింగ్ ఫ్లెక్సీలను తొలగించాలి

**వెంకటాపురం(రామప్ప) ప్రభాతవార్త:** వెంకటాపురం మండల కేంద్రంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల హోర్డింగ్‌లను ఫ్లెక్సీలను తొలగించాలని ములుగు జిల్లా ఉపాధ్యక్షులు సాద రాకేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయని హోర్డింగ్‌లను ఫ్లెక్సీలను ప్రధాన కోడళ్ళలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న కాని జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల వేళల్లో మూతపడ్డాయని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకున్న అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మండలం కేంద్రంలో విచ్చలవిడిగా హోర్డింగ్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి దొంగ ప్రచారాలు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్నారనాన్నరు. వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ విద్యాసంస్థల జాయిన్ కావాలని మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయాలపై జిల్లా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి మండల కేంద్రంలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్లను ఫ్లెక్సీలను పెట్టిన యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సమరశీల పోరాటాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, లక్ష్మణ్, బాలు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య ప్రేమికుడు జవహర్‌లాల్ నెహ్రూ

**ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, మే 27, ప్రభాతవార్త :** భారతావని పురోభివృద్ధికి పునాదులు వేసిన దార్శనికుడు, ప్రజాస్వామ్య ప్రేమికుడు, భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నెహ్రూ 59 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 1951 లో మొదటి పంచవర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచిన మహనీయుడని ఆమె అన్నారు. దేశాభివృద్ధికి అత్యవసరమని భావించి ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వంటి అనేక ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పారని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ఉత్పత్తి, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో ఆయన ఎంతో ముందుచూపుతో ఉన్నారని సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలపై అవగాహన



**ములుగు, మే 27, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుండి 22 వ తేదీ వరకు నెలవారి ప్రణాళికను ములుగు ఎస్పీ గౌస్ ఆలం శనివారం ప్రకటించారు. అందులో భాగంగానే బ్లూ కోర్టు, డయల్ 100 వంటి అత్యవసర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపులు ఏరా ్పటు చేయాలని, ట్రైబల్ యువతకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని, రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం, డ్రగ్స్ వంటి వలన కలిగే నష్టాలను యువతకు తెలియజేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్ హౌస్, పోలీలుల విధులు, మహిళల భద్రతకై షీ టీం లపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పిడిసిఆర్‌బి సుభాష్ బాబు, డీఎస్పీ రవీందర్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

**చిట్యాల, మే 27 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎంపి పసునూరి దయాకర్ అన్నారు. మండల కేంద్రంలో రూ 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న మినీ స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిటీ చైర్మన్ నాగుల వెంకటేశ్వర్లుతో కలిసి వారు లాంఛనంగా శంకుస్థాపన చేశారు. రూ 25లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటి హాల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో చిట్యాల మండలానికి చారిత్రక ఘట్టం ఉందని గుర్తు చేశారు. ప్రత్యేకంగా సాగు నీటి ఎద్దడి నివారణ విషయంలో సీఎం కేసిఆర్ పలుమార్లు ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఎస్ ఆర్ ఎస్ పి డి బి ఎం 38 కాలువలకు చివరి ఆయకట్టు వరకు నీరు చేరేది కాదని ప్రస్తావించినట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అనంతరం ఎస్సా రెస్పీ కాలువల ద్వారా రైతాంగానికి సాగునీరు పుష్కలంగా అందుతుందని చెప్పారు. తనకు చల్లగరిగ గ్రామం నుండి ఉద్యమ చరిత్ర ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా మండలానికి ఎనలేని కృషి చేసినట్లు చెప్పారు. ఆంధ్ర వలస పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని ఎదిరించిన ప్రాంతం చిట్యాల మండలంగా అభివర్ణించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఎం కేసిఆర్ అనేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని చెప్పారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పంన్నిన బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామెడి రత్నాకర్‌రెడ్డి. ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి సర ్పంచుల పూర్ణచందర్‌రావు, చింతల శ్వేత సుమన్, తొట్ల లక్ష్మి ఐలయ్య, కసిరెడ్డి సాయి, సుధ రత్నాకర్‌రెడ్డి, సాంబమూర్తి రజిత, శ్రీనివాస్, ఎంపిటిసి కట్కూరి పద్మా నరేందర్, ఎంపిడివో రామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, నాయకులు బుర్ర శ్రీధర్, పిట్ట సురేస్, బాబు, అల్లం రవీందర్, రమణాచారి, ప్రభాకర్ ఏ వైస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# లక్ష్య, ముస్కాన్ పథకంలో మొదటిస్థానంలో జనగామ

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

లక్ష్య, ముస్కాన్ పథకాలలో తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లాను మొదటిస్థానంలో నిలిపినందుకు సంబంధిత వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభినందించారు. సెంట్రల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ రాష్ట్రంలోని అన్ని ఏరియా, మాత శిశుసంరక్షణ కేంద్ర ఆస్పత్రులల్లో క్వాలీటీ లేబర్‌రూమ్, ఆపరేషన్ థియేటర్స్ నిర్వహణ, వైద్యసేవలకోసం వచ్చే వారికి సంబంధించిన అత్యుత్తమ సేవలు అందించే సామర్థ్యం కలిగిన ఆస్పత్రుల్లో లక్ష్య, ముస్కాన్ పథకాలలో తెలంగాణ రాష్ట్రంలో జనగామ జిల్లాను మొదటిస్థానంలో నిలిపినందుకు సంబంధిత వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం డాక్టర్ సుగుణాకర్‌రాజును అభినందించారు. ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన వైద్యసేవలు మరింత అధికంగా అందించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం



**టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త**

టేకుమట్ల మండలం అమ్మ గార్డెన్స్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన జరిగిన. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆత్మీయ సమ్మేళన ఇచార్జ్ అరికెళ్ళ నర్సి రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం పార్టీ కోసం పని చేసిన వారికి కచ్చితంగా సముచిత గౌరవం దక్కుతుంది. పార్టీ జెండా మోసే వారిని వాటి కోసం పని చేసే వారని కేసిఆర్ కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాడు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని వారన్నారు. దేశానికే అన్నం పెడుతున్న రాష్ట్రంగా అవతరించింది. రైతులు పేదలు ఎక్కడ సంతోషంగా ఉన్నారంటే తెలంగాణ రాష్ట్రం సీఎం కేసిఆర్ వైపు చూస్తున్నారు. సీఎం కేసిఆర్ సంపద సృష్టిస్తున్నారు. సృష్టించిన సంప్రద నేరుగా లబ్దిదారులు, పేదలకు ఖాతాలో జమ చేస్తున్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాయి అంటే ముఖ్యమంత్రి కేసిఆర్ వల్లనే అని గ్రామాల్లో చర్చ జరిగేలాగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు పొలాల సర్వోత్తమ్‌రెడ్డి నామిని రాజేందర్, పొన్నం కోమాల చంద్రయ్య చదువు మధుర మహేందర్‌రెడ్డి, పందుగ శ్రీనివాస్, యుద్ధమరి మహేష్, సుజాత రమేష్, నందికొంగ భోభారాణి మహిపాల్‌రెడ్డి, కట్కూరి నరసింహారెడ్డి, పారునంది బుచ్చయ్య, ఎంపిటిసిలు పేరుమళ్ళ చంద్రకళ మొగిలి ఆది రఘు, సునీత సంగీ రవి, ఏనుగుల లచ్చిరెడ్డి. తిరుమల వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాక ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించాలి

## జాడి రామరాజు నేత



**ఏటూర్‌నాగారం, మే 27, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాక ఏజెన్సీ ప్రాంతాలలో మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్‌లు పర్యటించాలని బీజేపీ కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి జాడి రామరాజు నేత అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో శనివారం మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాడి రామరాజు నేగ హాజరై మాట్లాడుతూ ఏటూర్‌నాగారం నుండి జెడ్పిటీసీగా తెలుపొంది జెడ్పి చైర్మన్ అయిన కుసుమ జగదీష్ మండల ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏటూర్‌నాగారంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ మారు మూల గ్రామాలలో రోడ్లు, విద్యుత్, మంచినీరు, బస్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచాలని, వర్షాకాలం వచ్చిందంటే రోడ్లు చిత్తడి చిత్తడిగా దర్శనమిస్తాయని, సైడ్ డ్రైనేజీలను కాంట్రాక్టర్‌లు ఇష్టానుశారంగా నిర్మించడంతో డ్రైనేజీలలో నీటి నిల్వలతో దర్శనమిస్తున్నాయని ఇకనైనా ఏటూర్‌నాగారం మండలంపై దృష్టి సారించి రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా ములుగు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం, మహిళల అభివృద్ధి కోసం మంత్రి సత్యవతి రాథోడ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో తెలిజేస్తూ ఏజెన్సీ ప్రాంతాలలో పర్యటిస్తే బావుంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, ఓసిబి అధ్యక్షులు చిటమట శ్రీను, యువమోర్చ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షులు వావిలాల జనార్ధన్, చిన్నబోయినపల్లి శక్తి కేంద్రాల ఇంచార్జి శ్రీను, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడిసెలను తొలగించిన అధికారులు



**మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని గుమ్ముడూరుకు చెందిన సర్వే నెంబర్ 287/1 ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. శనివారం రెవిన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు అట్టి గుడిసెలను కూల్చివేశారు. గత కొన్ని నెలలుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదల గుడిసెలను కూల్చడంతో గుడిసెవాసులు రోడ్డున పడ్డారు. దీంతో గుడిసెవాసులకు, పోలీస్‌లకు మద్య తొపులాట జరిగి ఉద్విగ్న వాతావరణం నెలకొంది. కొంతమందిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడా వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జాచేస్తే చూసిచూడనట్టు ఉన్న అధికారులు తాము నిలువనీడ కోసం జానేడు జాగలో గుడిసెలు వేసుకుంటే జిల్లా యంత్రాంగం అంతా కదిలివచ్చి తమ గుడిసెలను కూల్చడం హేయమైన చర్య అన్నారు. జీవో 58ప్రకారం అట్టి స్థలాల్లో తమకు పట్టాలు ఇవ్వాలని గుడిసెవాసులు కోరుతున్నారు.

# హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాయి కృష్ణదేవ్

**వరంగల్ ప్రభాతవార్త మే 27:**

వరంగల్ ప్రాంతానికి చెందిన బేతి సాయి కృష్ణ దేవ్ ప్రస్తుతం వరంగల్ జిల్లా హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్ గా తన విధులు నిర్వహిస్తున్నారు. కార్యనిర్వహణ పట్ల సాయి కృష్ణ కనపర్చిన శ్రద్ధ చూసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వారు సాయి కృష్ణను అభినందించి తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ తనకి అప్పగించిన బాధ్యతలను అంత:కరణ శుద్దితో, సక్రమంగా నిర్వహిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ రాష్ట్ర, జిల్లా సభ్యులు పాల్గొనడం జరిగింది.



# కార్యకర్తలే పార్టీకి వెన్నుముక

**ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాలు**

**కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తాం**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24, 25, 28వ డివిజన్ల కార్పొరేటర్లు గందె కల్పన నవీన్, ఆకుతోట తేజస్విని శిరీష్, బస్వరాజు అధ్యక్షతన ఆయా డివిజన్లలోని ప్రైవేట్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలను ఒక్కొక్కరిగా వారి వారి ఆర్థిక పరిస్థితి, ఎదుగుదలకు కావాల్సిన తోడ్పాటును వారు నివసించే కాలనిలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వనా బిఆర్‌ఎస్ సర్కార్ ప్రజలకు గొప్ప పాలన అందిస్తుందని కార్యకర్తలకే బిఆర్‌ఎస్ పార్టీ పట్టుకొమ్మలని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలు పట్టుదలతో పని చేస్తూ మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయి వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి డివిజన్ల వారికి చేపట్టాల్సిన చర్యలు, కార్యకర్తల, సంక్షేమం, అభివృద్ధిపై కులంకుషంగా ఎమ్మెల్యే చర్చించారు. డివిజన్లలోని సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక సమస్యలను పరిష్కారం చూపి ప్రతి కార్యకర్తలను కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలందరికి బిఆర్‌ఎస్ పార్టీలో, ప్రభుత్వ పథకాలలో సముచితమైన స్థానంక కల్పిస్తామని ప్రభుత్వ పథకాలైన దళితబంధు, గృహలక్ష్మి డబుల్‌బెడ్‌రూమ్ ఇతర పథకాలలో అర్హులైన నిరుపేద కార్యకర్తలకు మొట్టమొదటి ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. లీడర్లు కార్యకర్తల మధ్య సమన్వయంతో పనిచేసి మన పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలతో కొత్త పాత అనే బేదం లేకుండా అందరం కలిసి కట్టుగా పనిచేస్తామని పిలుపునిచ్చారు. 28వ డివిజన్‌లోని పలు ప్రాంతాలకు వరద నీరు ముంపు కలుగుతుందని ఆ సమస్య శాశ్వత పరిష్కారం కోసం 156 కోట్ల రూపాయలతో ప్లాన్ సిద్ధం చేస్తామని అతి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌బాబు, రాష్ట్ర నాయకులు, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, తోట హరీష్, డివిజన్ ఇంచార్జి కుందారపు రాజేందర్, బిఆర్‌ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, కిరణ్‌కుమార్, సోను, మదన్, రబ్బాని, దేవాలయ చైర్మన్ రాజు, బిఆర్‌ఎస్ నాయకులు, చిట్టిమల్ల రమేష్, శంకర్‌సింగ్, ఠాకూర్, డివిజన్లో కార్యకర్తలు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




## సోషల్ మీడియా వారియర్స్‌తో కొండా సుష్మిత పటేల్

**ఎన్నికల వ్యూహంపై సామాజిక మాధ్యమం ప్రతినిధులతో బేటీ**

**అధికార ప్రతిపక్షాల పార్టీలపై సోషల్ మీడియా వేదికగా దాడులు**





వరంగల్ ప్రభాతవార్త మే 27:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిపై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యుత్తరం ఇవ్వడానికి సోషల్ మీడియా వారియర్స్ సిద్ధంగా ఉండాలని కొండ సుష్మిత పటేల్ (చిట్టక్క) పిలుపునిచ్చారు. శనివారం కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌తో కొండా సుష్మిత పటేల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బిజెపి బిఆర్‌ఎస్ పార్టీలు అవినీతితో పాటు అరాచక పాలనపై ప్రజలకు అర్థం అయ్యేలా సోషల్ మీడియా వేదికగా నిత్యం కృషి చేయాలని సూచించారు. అనంతరం సుష్మిత పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిస్థానం చేసిన యూత్ డిక్లరేషన్ అధికార పార్టీ చేసే అగడాలు భూకబ్జాలను ఎప్పటి కప్పుడు సోషల్ మీడియా ద్వారా బహిర్గతం చేసి ప్రజల ముందు ఉంచాలని వారి అన్యాయాన్ని ఎండగట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజక వర్గంలో కొండా సురేఖ గెలుపుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై అధికార పార్టీకి ధీటుగా ఎదురొడ్డి నిలబడి వరంగల్ తూర్పులో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్టెం నవీన్, రమేశ్ యాదవ్, తూర్పు నియోజక వర్గంలోని అన్ని డివిజన్లోని సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ సాక్షర భారత్ కోఆర్డినేటర్స్

**ప్రభుత్వం పట్టింపే కరవైంది**

**కోఆర్డినేటర్లను ప్రభుత్వం ఆదుకోవాలి**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 27:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని సాక్షర భారత్ అక్షర జ్వాల కోఆర్డినేటరుల ప్రభుత్వం నిర్లక్ష్యంతో మరుగున పడే ప్రమాదం ఏర్పడింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా నాయకులు మాట్లాడుతూ నిరక్షరాశ్యత నిర్మూలించుట కోసం 1982లో కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు గ్రామాలలో సర్వశిక్ష అభియాన్ కింద ఉచిత పలకలు బలపాలు పుస్తకాలు పంపిణీ చేస్తూ అక్షరాలు తీర్చిదిద్దుట కోసం ప్రతి 20 మందికి ఒక వాలంటరీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఉచిత విద్యను అందించడం ఈ ప్లాన్ ఐదు సంవత్సరాలు పొడిగించగా దానిని 15 నుండి 60 ఏండ్లు వారికి నిరక్ష రాశ్యులను అక్ష రాష్యులుగా నేర్పడం కోసం ఇద్దరు వాలంటిర్ లను ఏర్పాటు చేసి వారికి 500 గౌరవ వేతనం ఇవ్వడం జరిగింది దీనిపై పర్యవేక్షణ ఎంపిడిఓ ఎమ్మార్వో ఎంఈఓ పాఠశాల హెడ్మాస్టర్ వీరు కోఆర్డినేటర్ల పై పర్యవేక్షణ చేస్తుండే వారు. ఈ ప్లాన్ పొడిగించి సాక్షర భారత్ ప్రతి గ్రామంలో స్త్రీ పురుషులతో పదవతరగతి పాసైన వారిని పూర్తిగా గ్రామంలో 100శాతం నిరక్షస్యతను నిర్మూలించడం కోసం అందరికీ అనే విధానములో సెప్టెంబర్ 8 2008న డా.మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి అధ్వర్యంలో రూప కల్పన జిరిగింది. ప్రతి గ్రామానికి ఇద్దరిని విసివోల చొప్పున దాదాపు 30 వేల మంది విసివోలను ఏర్పాటు చేసి వారికి నెలకు 2000 రూ గౌరవ వేతనం ఇవ్వడం జరిగింది. వారి అధ్వర్యంలో గ్రామాల్లో నిరక్ష రాష్యులకు అక్షరాలు నేర్పిన చరిత్ర సాక్షర భారత్ విసిఓ లకు ఉండగా విరియొక్క గేరవ వేతనం ప్రతి నెల నేరుగా బ్యాంకులో జమ అయ్యేవి, ప్రభుత్వ కార్యక్రమాలు ఎలక్షన్ డ్యూటీ నీటి బిల్లులు ఇంటి బిల్లులు ఇంటివి బాత్‌రూమ్ లను విసిఓలు కట్టించిన చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమగ్ర సర్వేలో పాలుగొని సక్సస్ చేసి ప్రభుత్వ పనులను చేసినట్లు విసిఓలకు అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు స్మిత సభర్వాల్ ఆమ్రపాలి కలక్టర్ లతో ప్రశంశలు అందుకున్నారు. ప్రభత్వాల నిర్లక్ష్యంలో సాక్షార భారత్ కో ఆర్డినేటర్ ల జీవితాలు రోడ్డున పడ్డాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోఆర్డినేటర్లను విధుల్లోకి తీసుకొని గ్రామ పంచాయితీల్లో ఇతర ఏ పనిలోనైనా పెట్టించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెంటనే సాక్షర భారత్ కో ఆర్డినేటర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# తక్షణమే ఏకలవ్య కమ్యూనిటీ హాల్‌ను పునరుద్ధరించాలి

**డివిజన్లో పేరుకు పోయిన ప్రజా సమస్యలు**

**కనీస వసతులకు నోచుకోని కాలనీ వాసులు**

**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**



వరంగల్ ప్రభాతవార్త మే 27:
వరంగల్ తూర్పు నియోజకవర్గలోని డివిజన్లో పేరుకు పోయిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం నాలుగవ బస్తీ నిద్ర కార్యక్రమం 19వ డివిజన్ అధ్యక్షులు పులిశేరి ఉపేందర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరి శంకర్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి జన్ను మార్టిన్ లూథర్, డివిజన్ ఇంచార్జ్ మురళి కృష్ణలతో పాల్గొని డివిజన్ ప్రజలు ఎరుర్కొంటున్న పలు ముఖ్యమైన అంశాల మీద చర్చించారు. బివిజన్ లోని బూతు అధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి బస్తీల్లో పర్యటించారు. రంగసముద్రం, స్మశాన వాటిక, ఎస్టి కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ వ్యవస్థ, నీళ్ల లీకేజీ చర్చకు వచ్చిన అంశాల స్థలాలను పరిశీలించారు. అనంతరం కుసుమ సతీష్ మాట్లాడుతూ కాశిబుగ్గ ప్రాంతంలో ఏకలవ్య కులస్తులు ఎన్నో ఎండ్లుగా జీవనం సాగిస్తున్న వారి కొరకు కేటాయించిన ఏకలవ్య కమ్యూనిటీ హాల్‌ను మున్సిపాలిటీ అదికారులు అభివృద్ధి చేస్తామని నమ్మించి లాక్కున్నారని, రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఈ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి నోచుకోలేదని ఈ కారణంగా ఇది పూర్తిగా పాడుబడ్డ బంగ్లాగా తయారైందని అన్నారు. వీధి, కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయని, అసంఘటిత కార్యక్రమాలకి అడ్డిగా మారిందిని దీన్ని వెంటనే మున్సిపాలిటీ నూతన కమిషనర్ సందర్శించి అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. స్తానికంగా ఉండబడే ప్రభుత్వ స్థలానికి చెందిన శ్మశాన వాటిక కబ్జాకు గురి అవుతుందని కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై కార్పోరేషన్ అధికారులతో చర్చిస్థామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓంప్రకాశ్ కొలారియా, పగడాల సధర్శన్, అల్లి అజయ్, కడారి ఓంప్రకాశ్, పల్లకొండ కోటి, సొల్లేటి రాఘువ చారి, సతీష్, మెరుగు ప్రకాష్, కోట సతీష్, డివిజన్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహానాడు సభలో వరంగల్ జిల్లా నాయకులు

**వరంగల్ ప్రభాతవార్త మే 27:**
తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు ప్రతినిధుల సభకు తెలంగాణ నుండి వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం నాయకులు చిలువేరు రవీందర్ అధ్యక్షతన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టిడిపి ప్రజల గుండెల్లో స్థిరంగా ఉందని అనడానికి మహానాడుకు కదిలి వచ్చిన ప్రజలను, అభిమానులను, కార్యకర్తలను చూస్తుంటే అర్ధం అవుతుందని అన్నారు. అధికార పార్టీ అవినీతి, ఆరాచకం దరహంకార పాలనే టిడిపికి పూర్వ వైభవం తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.



జనగామ వార్త

# కలెక్టరేట్ ముందు బీజేపీ నిరసన దీక్ష

## - వడగళ్ల బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

**జనగామ టౌన్, మే27 ప్రభాతవార్త :** వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. శనివారం బీజేపీ కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడమటి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేలు ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు రైతులకు ఒక్కరూపాయి కూడా అందలేదని, నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందించాలని, లక్షరూపాయల రుణమాఫీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే రైతులు సరైన సమయంలో తగిన బుద్ధిచెబుతారని, రైతు సమస్యలపై రైతులకు న్యాయంజరిగేంత వరకు బీజేపీ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ భాస్కర్‌రెడ్డి, వేణు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, దుబ్బ రాజశేఖర్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, అసెంబ్లీ కన్వీనర్లు బల్ల శ్రీనివాస్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు మహిపాల్, బొజ్జపల్లి సుభాష్, పెద్దోజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# లంచం అడిగిన అధికారిని సస్పెండ్ చేయాలి

## - జేఏసీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

**జనగామ, మే27 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలో గిరిజన యువకుడు బానోతు మల్లేశ్ అనే యువకుడు ఇల్లు కట్టుకోవాలనే కళతో కష్టపడి దాచుకున్న డబ్బుతో జనగామ పట్టణంలో లక్ష్మీబాయి కుంట వద్ద 150గజాలలో ఇల్లు కట్టుకునేందుకు టీఎస్ బి పాస్ వెబ్‌సైట్‌లో 44వేల చాలన్ కట్టి అనుమతి కోసం దరఖాస్తు చేశాడు. ఇట్టి దరఖాస్తును కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే డీటీ నరేష్ అనే అధికారి దర్యాప్తు చేసి రూ.10వేలు లంచం అడగగా దరఖాస్తు దారుడు నిరాకరించడంతో ఎటువంటి సమస్య లేకున్నా ప్లాట్ అనుమతిని తిరస్కరించాడు. దీంతో బాధితుడు జనగామ జేఏసీ నాయకులను సంప్రదించగా శనివారం ఉదయం జనగామ జిల్లా జేఏసీ నాయకులు బ్యానర్‌పట్టుకుని కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపి జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ని కలిసి సదరు అధికారిని సస్పెండ్ చేయాలని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జేఏసీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, సల్ల మహేష్, వెంపటి అజయ్, మద్దెల కార్తిక్, అప్పు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# పేదింటి పెళ్లికి పుస్తె,మట్టెలు అందచేత



**జఫర్‌గఢ్, మే27 ప్రభాతవార్త :** మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన నిరుపేద యువతికి ఉల్లెంగుల రోజా వివాహానికి చేర్యాలకు చెందిన ఆర్యవైశ్య దంపతులు దిడిగం సరిత-రమేష్ దంపతులు పుస్తె,మట్టెలు అందచేశారు. యువతి తండ్రి కృష్ణమూర్తి గతంలోనే మరణించాడు. ఇప్పటికే ఒక సోదరి వివాహం జరగగా, మరొక సోదరి వివాహం జరగాల్సి ఉంది. కాగా, స్థానిక స్వచ్ఛంద సేవకుడు పల్లెరాజిరెడ్డి స్పందించి దాతల సహాయంతో పుస్తె,మట్టెలు రోజా కుటుంబ సభ్యులకు అందచేశారు. దీంతో దాతలను రాజిరెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సురేష్, శ్రీశైలం, ముదిరాజ్‌సంఘం అధ్యక్షుడు సంపత్, నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన వెల్ది ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి




**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను ఆయన నివాసంలో వెల్ది ఎంపీటీసీ సుల్తాన్ దేవేందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను వెల్ది,అశ్వరావుపల్లి గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మ కృష్ణారెడ్డి, నిమ్మ రామ్‌రెడ్డి, రావుల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎండలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :** వేసవికాలం ఈసంవత్సరం తీవ్రమైన ఎండలు, వడగాల్పులు ఉన్నందున మండల ప్రజలు ఎండలకు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఉదయం 11గంటలకు పనులు ముగించుకుని ఇండ్ల లోనే ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకూడదని ఆయన అన్నారు. అత్య వసరమైతే తప్ప ఎవరుకూడా బయటకు వెళ్లకూడదని ఆయన సూచి౦చారు. ఎవరికైనా వడదెబ్బ తగిలి అస్వస్థత అనిపించినా వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలి వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎంపీటీసీ ఆధ్వర్యంలో పోచమ్మ గుడి నిర్మాణం



**చిల్పూర్, మే27 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి నిర్మాణం దాత స్థానిక ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకటి రవీందర్ చేతుల మీదుగా పనులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంకటి రవీందర్, ఎంపీటీసీ మోతె శ్రీనివాస్, మోతె దేవయ్య, నీరటి రాజు, కొలెపాక శివయ్య, బొట్టు యాదగిరి, బీమగోని పవన్, బీమగోని శ్రీనివాస్, డీలర్ యాదగిరి, భూక్యలాలు, తేజావత్ వీరన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని అభినందించిన అధికారులు



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :** రఘునాథపల్లి నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఏర్పాటైన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, జనగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.కుమార్‌గౌడ్ కలిసి నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు మేకల రవీందర్, ప్రధాన కార్యదర్శి బంద రవీందర్, కోశాధికారి సుంకరి శ్రీనివాస్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ హాషీం, వెల్దిసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, మండలబీఆర్ఎస్ పార్టీ నాయకులు నామాల బుచ్చయ్య, దుబ్బాక హరీష్‌గౌడ్, తిప్పారపు మమత, తిప్పారపు రమ్య, ఎడ్ల బాలరాజ్, మోడల్‌స్కూల్ పీఈటీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిలోఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, మే27 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ గ్రామసభలో గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులపై, వేసవి కాలంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, హరితహారం మొక్కల సంరక్షణ, నర్సరీ పనులు, పల్లెప్రగతి పనుల నిర్వహణపై చర్చించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నియోజకవర్గంలోని ప్రతి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అలాగే మనం వాడుకున్న నీటిని వృధాగా పోకుండా ఉండాలంటే ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంత తప్పనిసరిగా నిర్మించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్‌మిల్లుకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు రొయ్యల కనకయ్య, ఉమ్మగోని రమ, మారపాక పద్మ, పండుగ లక్ష్మీ, దామెర ఉపేంద్ర, బర్కా రాజయ్య, ఎడమ లావణ్య, కోఆప్షన్ సభ్యులు ఐలోని మల్లేశం, కుంబోజు మల్లేశం, బేతి మంజుల, పంచాయతీ కార్యదర్శి జెల్లెల శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఎలీషా, ఆశా వర్కర్ మాధవి, గ్రామ కారోబార్ ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఐదుగురు క్రీడాకారుల ఎంపిక



**రఘునాథపల్లి, మే27 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సీఎం కప్23 క్రీడోత్సవాలలో భాగంగా ఈనెల 22,23,24తేదీల్లో జనగామ కేంద్రంలోని మినీస్టేడియంలోజరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రఘునాథపల్లి మండలం నుంచి పలు క్రీడావిభాగాల్లో క్రీడాకారులు పాల్గొని ఐదుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో పాల్గొన్న రఘునాథపల్లి మండల కబడ్డీ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి పలువురి ప్రముఖులచే ప్రశంసలు అందుకుంది. కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గండికోట కుమార్, పార్వత సుభాష్, గుండ నవీన్, వాలీబాల్ క్రీడల్లో శాగ అన్వేష్, కదారి అజయ్ ఈనెల 28,29,30తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైన శుభ సందర్భంగా శనివారం సీఐ సంతోష్, ఎస్ఐ రఘుపతి రూ.3వేలు పారితోషికం అందచేశారు. క్రీడాకారులను ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, ఎంఈఓడీవో హాషీం, స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల వివకుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మారపాక రాజయ్య, వెల్ది గ్రామసర్పంచ్ కొయ్యడ మల్లేశ్, మండల కబడ్డీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీం కోచ్ శాగ తిరుమలేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## గోల్డెన్ జూబ్లీకి ఎమ్మెల్సీ కడియం 50వేల విరాళం



**స్టేషన్‌ఘన్‌పూర్, మే27 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని నిర్మల మాత క్యాథలిక్ చర్చ్ 50సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ వేడుకల వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రూ.50వేలు విరాళాన్ని నిర్వాహకులకు శనివారం అందచేశారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల సంప్రదాయాలను గౌరవిస్తుందన్నారు. అందరు కలిసికట్టుగా గోల్డెన్ జూబ్లీ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు,జూబ్లీ వేడుక కమిటీ సభ్యులు, మాజీ సంఘ పెద్ద చింత జాకొబ్, కడియం యువసేన నాయకుడు జీడి ప్రసాద్, సున్నం యాదగిరి, సింగపురం రవి, సింగపురం గడ్డంఎల్లయ్య, సింగపురం బలగం వెంకటయ్య, సింగాపురం ఎల్లేశ్, కొడిదేటి రాజేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**పాలకుర్తి, మే27 ప్రభాతవార్త :** మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన జోడు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి గ్రామంలోని ప్రగతి పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు మొలుగూరి యాకయ్య మాట్లాడుతూ ప్రగతి పరపతి సంఘంలో సభ్యుడు ఎవరైనా మరణించినా ఆ కుటుంబానికి సంఘం తరుపున ఆర్తికసాయం అందచేయనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యుడైన సోమయ్య మరణించడంతో ఆ కుటుంబానికి శనివారం పదివేలు ఆర్థికసాయం అందచేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొమురయ్య, ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు కన్నా, ఎండి.రహీం, సోమయ్య, యాకన్న, అంజయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, వెంకన్న, మారయ్య పాల్గొన్నారు.

## చండిక అమ్మవారికి సహస్ర కలువ పుష్పాలతో అలంకరణ



**పాలకుర్తి, మే27 ప్రభాతవార్త :** పాలకుర్తిలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండిక అమ్మవారికి జనగామ జిల్లాకేంద్రానికి చెందిన భక్తుడు కుటుంబ సమేతంగా వచ్చి సహస్ర కలువ పుష్పాలను, ఇత్తడి వ్రేలాడే దీప ప్రమిదలు సమర్పించారు. ఈసందర్భంగా అర్చకులు చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం, సహస్ర కలువ పుష్పాలతో విశేష అలంకరణ, నక్షత్ర హారతి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జఫర్గడ్ జట్టు ఎంపిక



**జఫర్‌గడ్, మే27 ప్రభాతవార్త :** యువజన క్రీడా శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్‌పోటీలలో భాగంగా బుధవారం జనగామలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల పోటీలలో జఫర్‌గడ్ మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీలు తెలిపారు. జనగామ జిల్లాలోని 12మండలాల నుంచి జరిగిన ఈ పోటీలలో వాలీబాల్ విభాగంలో జఫర్‌గడ్ జట్టు ప్రథమస్థానం సాధించింది. ఈనెల 28, 29, 30తేదీలలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జఫర్‌గడ్ మండల వాలీబాల్ జట్టు పాల్గొంటుందని మండల పీఈటీలు కొండరవి, యాదగిరి, మనోహర్, సుమలత తెలిపారు. ఈసందర్భంగా పలువురు పీఈటీలను అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత




**పాలకుర్తి, మే27 ప్రభాతవార్త :** మండలకేంద్రానికి చెందిన రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు పరామర్శించి కుటుంబానికి చేయూత అందించారు. మృతుడి కుటుంబానికి చిదిరాల శ్రీనివాస్ సహకారంతో బియ్యం, నిత్యావసర వస్తువులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్టు ప్రతినిధులు అబ్బోజు యాకస్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**చిల్పూర్, మే27 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వెంకన్న సన్నిధిలో వేంకటేశ్వరస్వామి కళ్యాణంను శనివారం అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణంను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు, చిల్పూర్ ఎస్ఐ బి.వినయ్‌కుమార్ దంపతులు, పల్లగుట్ట గ్రామ ఎంపీటీసీ జి.ఝాన్సీ, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని రఘునాథపల్లి గ్రామ వాస్తవ్యులు సముద్రాల వెంకట నరసింహారావు-జానకి దంపతులు నిర్వహించారు.

## కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్



**పాలకుర్తి, మే27 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం పాలకుర్తిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మేదర కులస్తులు కలిసి తమకు అన్నిరంగాల్లో అన్నివిధాలుగా ఆదుకోవాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులస్తులైన మేదరి కులస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రతీ కులానికి లక్షరూపాయల చొప్పున తెలంగాణ ప్రభుత్వం తరుపున ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వెదురు సొసైటీల బకాయిల రద్దుకు తక్షణ చర్యలు తీసుకుంటామని, జనగామ జిల్లా కేంద్రంలో మేదరి సంఘ భవనానికి స్థల సేకరణ, భవన నిర్మాణానికి ఐదులక్షలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. మేదరులకు పెన్షన్ ఇప్పించుటకు సీఎంతో మాట్లాడుతానని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మేదర సంఘం జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



**పాలకుర్తి, మే27 ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏడీఏ పరుశరాం అన్నారు. శనివారం మండలంలోని మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ధరల పట్టికలను విత్తనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎవరైనా ఫర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఆయన వెంట ఏవో వరలక్ష్మీ తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*



జిల్లాలో ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి కొనుగోలు, పురోగతిపై అధికారులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 1 లక్ష 20 వేల టన్నుల మెట్రిక్ ధాన్యం అంచనా ఉండగా ఇప్పటి వరకు 185 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 23557 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 25 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందని, 33 వేల మెట్రిక్ టన్నులను రైస్ మిల్లులకు రవాణా చేశామని అన్నారు. రానున్న రోజులలో వచ్చే ధాన్యం తాత్కాలిక గోదాములకు తరలించాలని సూచించారు. రైతులు ధాన్యంను ఆరబెట్టి చెత్త తాలు లేకుండా శుభ్రమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఏలాంటి ఆందోళనకు గురి కావల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటను పూర్తి స్థాయిలో చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యంను కొనుగోలు చేస్తామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు ముందుగానే ధాన్యంను తనిఖీ చేయాలని, కొనుగోలులో నిర్లక్ష్యం వహించినా రైతులకు ఇబ్బందులు కలిగించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం, డీఎం సివిల్ సప్లై రాఘవేందర్, డిసిఎస్ఓ వాజిద్‌అలీ, డిసిఓ మద్దిలేది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ పనితీరుపై అభిప్రాయ సేకరణ

*భూపాలపల్లిరూరల్, మే27, ప్రభాతవార్త*



ధరణి పోర్టల్ పనితీరుపై రైతుల నుండి సాధిక పౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ అభిప్రాయాలను సేకరించారు. భూపాలపల్లి మండలంలోని శ్యాంనగర్, కొంపల్లి, గొర్లవీడు గ్రామాలలో శనివారం సమావేశం నిర్వహించి ధరణీ పోర్టల్ పనితీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధరణి పోర్టల్ ఆన్‌లైన్ విధానంను రద్దు చేసి ఆఫ్‌లైన్ విధానంలో ధరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. రైతుల నుండి సేకరించిన అభిప్రాయాలను హైకోర్టుకు నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బూక్యా కిరణ్, సమ్మయ్య, రాజు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్యను ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో శనివారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా గనికి తొలి సారిగా వచ్చిన సందర్భంగా బడితెల సమ్మయ్యకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్మికులతో కలసి వారు గనిలో ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఫిట్ సెక్రటరి బాషనపల్లి కుమారస్వామి అద్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించగా, బడితెల సమ్మయ్యను శాలువా కప్పి కిరీటం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, జూపాక శ్రీనివాస్, శంకర్, ఓరుగంటి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటించాలి

*భూపాలపల్లి, మే27, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పుల్లూరిరామయ్యపల్లి, మైపల్లి, మహాబూబ్‌పల్లి 09, 10వ వార్డులో చేపట్టిన శానిటేషన్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, మురికి కాలువలు, ఇంటి చుట్టూ వ్యర్థ పదార్థాలు లేకుండా చూసుకోవాలని, లేని పక్షంలో రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్‌లు బద్ది సమ్మయ్య, తొట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యంను కొనుగోలులో ప్రభుత్వం విఫలం

*మొగుళ్లపల్లి, మే27, ప్రభాతవార్త*



వరి ధాన్యంను కొనుగోలు చేసే విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రంను స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు, రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేయటం లేదని, మారుతున్న వాతావరణ పరిస్థితులలో వర్షం పడితే వారి పరిస్థితి ఎంటని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నుండి వరి ధాన్యంను కొనుగోలు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గత వారం నుండి వరి కొనుగోలు కేంద్రాలకు వస్తున్నప్పటికి ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, నాయకులు బండి సుదర్శన్‌గౌడ్, పోలినేని లింగారావు, క్యాతరాజు సతీష్, తక్కల్లపల్లి రాజు, వోనపాకల ప్రసాద్, యండి రఫీ, నడిగోటి రాము, పసరగొండ మహిపాల్ పాల్గొన్నారు.

## ఉద్యమాకారుడి కుటుంబానికి నాగుర్ల అండగా

*టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త*

మండలం వెంకట్రావుపల్లి (బి) గ్రామానికి చెందిన ఉద్యమకారుడు గుంటి తిరుపతి అనారోగ్యంతో మృతి చందాగా వారి యొక్క కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి అన్ని వేళలా ఆదుకుంటానని, భరోసా ఇచ్చి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు వెంట చిట్యాల, ఎంపిటిసి కట్కూరి పద్మ నరేందర్ మొగుళ్ళపల్లి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి ఇసిపేట సర్పంచ్ కొడారి సునీత రమేష్, మొగుళ్ళపల్లి ఎంపిటిసి పున్నం చందర్ చిట్యాల సోషల్ మీడియా ఇంచార్జి కట్కూరి రాజేందర్, మండల నాయకులు నేపాలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలం వస్తుంది.. వడ్లు కొనుగోలు చేయండి

### -కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన గండ్ర

*మొగుళ్ళపల్లి, మే 27, ప్రభాతవార్త*



వర్షకాలం సాగుకు సమాయత్తం కావాలని రాష్ట్ర రైతులకు సూచిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మారుతున్న వాతావరణ పరిస్థితులలో మారుతూ వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో పిఏసిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి గండ్ర పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత వారం పది రోజుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని అన్నారు. ధాన్యాన్ని కోనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాదని, తరుగుల పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు. మండల పార్టీ ప్రెసిడెంట్ ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ కా ంగ్రెస్ ప్రెసిడెంట్ బండి సుదర్శన్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోలినేని లింగారావు, మొగుళ్ళపల్లి, టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, నాయకులు తక్కళ్ళపల్లి రాజు ఉన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన

*టేకుమట్ల, మే 27, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో 20లక్షల రూపాయలతో గర్మిళ్ళపల్లి గ్రామంలో 20లక్షల రూపాయలతో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణానికి ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్,, వరంగల్ పార్లమెంట సభ్యులు పసునూరి దయాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవిష్ మిశ్రా భూమి పూజ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని, పేద ప్రజల సౌకర్యార్థం నిర్మించే ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనివరన్నారు. బిఆర్ఎస్‌పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, గర్మిళ్ళపల్లి, సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, ఎంపిటిసి ఏనుగు తరుమలా లచ్చిరెడ్డి, సర్పంచ్ పొలాల సర్వోత్తమ్ రెడ్డి, ఎంపిటిసి ఆది సునిత రఘు, బిఆర్ఎస్ మండల నాయకులు నరేష్, వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆశాజ్యోతి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు టేకుమట్ల ఉపసర్పంచ్ నిమ్మల స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ వర్ధంతి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే27, ప్రభాతవార్త

మహబూబాబాద్‌లోని ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొని మహాత్మగాంధీకి ప్రియ శిష్యులుగా మారి అనేకసార్లు జైలుజీవితాన్ని గడిపారన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న హయంలో దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. పారిశ్రామిక రంగంలో విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. విద్యతోనే విజ్ఞానం వస్తుందని నమ్మి చదువుకు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. స్టీల్‌ప్లాంట్, ఓఎన్‌జిసి, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ మొదలైనటువంటి జాతీయ సంస్థలకు పునాదులు వేశారన్నారు.



బిజెపి ప్రభుత్వం ఈ 9సంవత్సరాలలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేట్‌శక్తులకు అప్పగించడం ఎంతని ప్రశ్నించారు. అతని ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు భూక్య శ్రీను, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, మాజి జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, మాజీ పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌నాయక్, సీనియర్ నాయకులు ఎండి అరుణ్, నరేష్, కొత్త యుగందర్, కరుణాకర్, గుగులోతు శ్రీను, చారి,కార్యకర్తలు పాల్గొన్నారు.




# నెహ్రూసేవలు మరువలేనివి

కురవి, మే27, ప్రభాతవార్త

జవహర్‌లాల్‌నెహ్రూ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కురవి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్ అన్నారు. శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, మిరియాల లక్ష్మయ్య, తరాల వీరభద్రం, బిసిసెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, కొర్ని అనిల్, నల్లెల గ్రామపార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య, కత్తి వెంకన్న, పరిపూర్ణాచారి, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# వికలాంగుల పెన్షన్ 10వేలకు పెంచాలి



కురవి, మే27, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి ఇచ్చే ఆసరా పెన్షన్ రూ.10వేలకు పెంచాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజా కోరారు. శనివారం రడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పెరిగిన ధరలకు అనుగుణంగా లేదని విమర్శించారు. రాష్ట్రంలో వికలాంగులు 43శాతం ఉన్నారని జనాభా ప్రతిపాధికన 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు సంక్షేమ పథకాలు, రాజకీయ రిజర్వేషన్లు తక్షణమే అమ లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ముత్తినేని సీతారామయ్య, కందిపాటి ఉమేష్, ముత్తయ్య, అబ్బల్, బత్తిని వెంకన్న, ఇర్రి యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# సంచార జాతుల బతుకుల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త

రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంచార జాతుల బతుకుల్లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెలుగులు నింపిందని తెలంగాణ రాష్ట్ర సంచారజాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సంచారజాతుల కులాలను గత ప్రభుత్వాలు ఎవరు పట్టించుకోలేదని కనీసం కులం సర్టిఫికెట్ తీసుకోవాలన్నా అనేక ఇబ్బందులు ఉండే వన్నారు. కేసీఆర్ 16కులాలను గుర్తించి వారిని కూడా సంచారజాతుల కొరకు ప్రత్యేకంగా ఎంబిసి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పోరేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు 50వేల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. సంజారజాతుల కుటుంబాల పిల్లలకు మహాత్మ జ్యోతిరావుపూల గురుకుల పాఠశాలలో ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా సీట్లు కల్పించడం జరిగిందన్నారు. ఎంబిసి కార్పోరేషన్‌కు 44కులాల నుండే కార్పోరేషన్



చైర్మన్, డైరెక్టర్లను ఆ యొక్క కులాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కేంద్రప్రభుత్వం సంచార జాతులపై అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా సైనిక్‌స్కూల్, కేంద్రియ విద్యాలయాల్లో సంచారజాతుల పిల్లలకు ఎటువంటి ఎంట్రన్స్ పరీక్ష లేకుండా అవకాశాలు కల్పించాలని కోరుతున్నామన్నారు.

# పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్ రూరల్, మే27, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య కోరారు. శనివారం ముట్టతండా పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ సుమన్, కార్యదర్శి శివప్రసాద్‌లకు సిబ్బందితో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరన చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ వేతనాన్ని అమలు చేయాలన్నారు. ప్రతినెలా రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతి సిబ్బందికి 5లక్షల ఇన్సూరెన్స్, 10లక్షల ప్రమాదభీమా కల్పించాలన్నారు. వారికి అవసరమైన సామాగ్రిని అందజేయాలన్నారు. సిబ్బందిపై రాజకీయ నాయకుల వేదింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరెడ్డి, గ్రామస్థులు నారాయణ, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం: రెడ్యానాయక్

మరిపెడ, మే27, ప్రభాతవార్త

మృతురాలు భాగ్యమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆమె పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనివారం వడ్డూరి భాగ్యమ్మ ఇటీవల మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అనారోగ్యానికి గురై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నవయసులో భాగ్యలక్ష్మి మృతిచెందడం బాధాకరం అని ప్రభుత్వం తరుపున అన్నివిదాలు ఆదుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇల్లు వచ్చేలా కృషిచేస్తామన్నారు. ఆమె భర్తకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం గురించి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని భరోసా కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పల



నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఏడెల్లి పరుశురాములు, బయ్య బిక్షం, నాయకులు పానుగోతు వెంకన్న, మాచర్ల భద్రయ్య, గణేష్, మట్టె కాటయ్య, సైదులు, వీరబాబు తదితరులు ఉన్నారు.

# డెత్ రిపోర్టు ఉంటేనే ఓటును తొలగించాలి

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త



ఓటును తొలగించేందుకు మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ స్పష్టం చేశారు. శనివారం ఓటర్ల జాబితాపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఫారం 6లో పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారులతో చర్చించారు. తొలగింపులపై స్పష్టమైన ఆదేశాలు ఇస్తూ మరణధృవీకరణ పత్రం ఉంటేనే పేరును తొలగించాలన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో పరిశీలన చేయాల్సిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డివోలు కొమురయ్య, రమేష్, తహశీల్దారు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో విధులు నిర్వహించాలి



మరిపెడ, మే27, ప్రభాతవార్త

మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మరిపెడ అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఇక్కడ ఎస్సి కమ్యూనిటి హాలులో చైర్‌పర్సన్ సిందూరకుమారి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటి పన్నులు, వృత్తిపన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు బకాయిలు లేకుండా చూడాలన్నారు. మున్సిపాలిటికి ఆదాయం సమకూర్చినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. నూతన గృహాలకు తప్పనిసరిగా మున్సిపాలిటి అనుమతి పొందాలని లేనియెడల అట్టి గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిబ్బందితో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటిగార్డ్స్, పేషెంట్‌కేర్ సిబ్బందికి కనీస వేతనంగా ప్రభుత్వం పి.ఎఫ్, ఈఎస్ఐ పోను రూ. 12096 ఇవ్వాల్సి ఉండగా రూ.11వేత వేతనాన్ని మాత్రమే చెల్లిస్తుందని ప్రభుత్వం నిర్దేశించిన వేతనాన్ని ఇవ్వాలని కోరారు. పి.ఎఫ్, ఈఎస్ఐ కి చెల్లించాల్సినంత చెల్లించకుండా తక్కువ చెల్లిస్తున్నారని వీటిని తక్షణం పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బందికి కనీస వేతనంగా రూ.26వేలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవీందర్, శేఖర్, మనోజ్, వసంత, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# 29న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ


మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త



ఈ నెల 29న ఉదయం 10.గంటలకు మహబూబాబాద్‌లోని కోర్టు సెంటర్‌లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ప్రొఫెసర్ కొదండరాం ఆవిష్కరించనున్నట్లు స్థూపం నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఆవిష్కరణ వేడుకకు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు.

# మహానాడుకు భారీగా తరలిన టిడిపి నేతలు

**మహబూబాబాద్:** నందమూరి తారకరామారావు 100వ జన్మదినం సందర్భంగా రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మహానాడుకి మహబూబాబాద్ జిల్లా నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లానాయకులు ప్రేమ్‌చంద్‌వ్యాస్, రంజిత్‌కుమార్, చాడ సురేశ్, వర్ధన్నపేట ఇంచార్జ్, వరంగల్‌జిల్లా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# బంజారాల సంక్షేమానికి పెద్దపీట



తొర్రూరు రూరల్, మే 27, ప్రభాతవార్త

గిరిజనుల సంక్షేమానికి సిఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని మాజి ఎంపి సీతారాంనాయక్ అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ఆదివాసి, గిరిజనులకు స్వర్ణయుగం వచ్చిందన్నారు. దేశంలోని ఏ సిఎం కూడా చేయని రీతిలో ఎస్టిల సంక్షేమానికి ముఖ్య మంత్రి కృషిచస్తు న్నారని బడ్జెట్‌లో 250జీవోను విడుదల చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో జనాభా దమాషా ప్రకారం ఎస్టి రిజర్వే షన్లు 6నుండి 10శాతానికి పెంచారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 7 యూనివర్సిటీల్లో ఒక్కొ యూనివర్సిటీలో 500మంది విద్యార్థులకు వసతి కల్పించేలా బాలబాలికలకు వేర్వేరుగా హాస్టళ్ల నిర్మాణం చేపట్టిందని ఇందుకోసం రూ.140కోట్లు కేటాయించిందని అన్నారు. 2471 గిరిజన తండాలు, ఆదివాసిల గుడేంలను గ్రామపంచాయతీలుగా మార్చి అడవిబిడ్డల దశాబ్ధాల కలను సాకారం చేసిందని చెప్పారు. బంజార ప్రతినిధుల జాతీయ సదస్సు ఈ నెల 28న హైద్రాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 15కోట్ల బంజారాలు ఉన్నారని, బంజారాలకు ప్రత్యేక భాష ఉందని, ఆ భాసకు లిపి లేకపోవడంతో లంబాడాల చరిత్ర కనుమరుగవుతుందని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్న సిఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరినాయక్, బిక్షపతినాయక్, బీముడునాయక్, యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం భాదాకరం : కాంగ్రెస్

నెల్లికుదురు, మే 27, ప్రభాతవార్త



పార్లమెంట్ భవన ప్రారంభానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం భాదాకరం, ఇది మరో విధంగా గిరిజన ఆడబిడ్డను అవమాన పర్చడమేనని గిరిజన సంఘం కాంగ్రేస్ పార్టీ నాయకులు గుగులోతు యాకుబ్ (లక్కీ),ఎంపిటీసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కిసాన్‌సెల్ కోఆర్డీనేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్‌కు గిరిజన సహోదురులతో కలిసి పూలమాలలు వేసి,నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోడీ గిరిజన ఆడబిడ్డను గౌరవించి వెంటనే ప్రారంభానికి ఆహ్వానించాలన్నారు. రాజ్యాంగానికి విరుద్దంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజేపి గిరిజను అవమానం పరుస్ను ఒకే విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మౌనేందర్, నర్సయ్య,గుగులోతు రవి, ఇస్లావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికైన క్రీడాకారులకు ఎంపిడిఓ అభినందన

తొర్రూరు రూరల్, మే 27, ప్రభాతవార్త



సిఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శివకుమార్‌ను ఎంపిడివో సింగారపు కుమార్ అభినందించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపట్ల యువకులు ఆసక్తిపెంచుకొని వ్యక్తిగత వికాసానికి, ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని అన్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో షటిల్ బ్యాట్మెంటన్ సింగిల్స్ విభాగంలో తొర్రూరు పట్టణానికి చెందిన శివకుమార్ అత్యంత ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో గెలుపొంది మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రమంలో క్రీడాకారున్ని ప్రొత్సహించి శాలువాతో సత్కరించి జిల్లాస్థాయిలో తొర్రూరు మండలాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన శివకుమార్‌ను ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, ఎంపిడివో కుమార్‌లు అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, గౌస్, కోచ్ బిక్షపతి, ఇంచార్జ్ పిఈటి శ్రీనివాస్, సర్పంచ్ పుష్పలీల, సిబ్బంది శ్రీకాంత్, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో జవహార్‌లాల్ నెహ్రు వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని దివంగత నాయకుడు జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ దేశానికి మొదటి ప్రధానిగా పనిచేసి నెహ్రూ దేశానికి ఎంతో సేవచేశాడని స్వాతంత్ర పోరాటంలో అగ్రబాగాన నిలచిన వ్యకి ్త అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, జిల్లా కిసాన్ సెల్ ఛైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు పేరవేన లింగయ్య, కిషన్‌మార్పాక నిహారిక, ఇందరాపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఉసురు కేసిఆర్‌కు తగులుతుంది



ఇనుగుర్తి, మే 27, ప్రభాతవార్త

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కాంటాలు కాక,ఒకవేళ కాంటలైన ధాన్యం తరలించక, దాన్యాంను తరలించిన మిల్లుల తర్గులతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి రైతుల ఉసురు తగిలి ప్రజాక్షేత్రంలో కొట్టుకుపోవడం ఖాయమని కాంగ్రేస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు తోట వెంకన్న తీవ్రంగా మండిపడ్డారు. శనివారం పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలనుండి కాంటాలు చేసిన ధాన్యం ఎగుమతి చేయడం లేదని పండించిన పంటను రైతులు ఆవేశంతో కాల్చివేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మిల్లర్ల మాయజాలంతో ఏగ్రేడ్ దాన్యానికైనా దాన్యం మంచిగా లేదని బి గ్రేడ్ రూ.2020తొనే కొనుగోలు చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారన్నారు. రైతు రాజ్యం రావాలంటే కాంగ్రేస్‌పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొంతం వెంకన్న, సంచు భద్రయ్య,సత్తూరి యాదగిరి, నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్‌రెడ్డి, గంజి రాజేందర్‌రెడ్డి, దేవులపల్లి వెంకన్న, వల్లం మురళి, కుంచాల రాజు, గట్టగొర్ల వెంకన్న, మాల రాజు వివిద గ్రామాల రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూసల సమర శంఖారావాన్ని విజయవంతం చేయండి

మంథని - ప్రభాతవార్త



పూసల కులస్థుల సమస్యల సాదనకోసం ఈనెల 28న చేపట్టిన ఛలో కరీంనగర్ పూసల సమర శంఖారావాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుంటుపల్లి సమ్మయ్య కోరారు. పూసల కులాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఎంబిసిలో కేంద్రంలో డిఎస్టీలో కలుపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పూసల శంఖారావానికి ముఖ్యఅథితులుగా రాష్ట్ర బిసిసంక్షేమ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని పూసల సంఘం ప్రధానకార్యదర్శి కావేరి శ్రీనివాస్, చేసు రవి, గురువేశ్, కావేటి రాజేశ్వరి, పద్మ తదితరులు కోరారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందచేత

నెల్లికుదురు, మే 27, ప్రభాతవార్త



యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు తాము మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందచేసినట్లు గ్రామానికి చెందిన సిద్దివినాయక టెంట్‌హౌజ్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎర్రబెల్లిగూడెం గ్రామంలో క్రీడల్లోని అణిముత్యాలైన క్రీడాకారులు ఉన్నారని, వారిని వెలితీయాలంటే ఆటలు ఆడటానికి కావాల్సిన వస్తుసామాగ్రి అవసరం అనే విషయాన్ని గ్రహించి రూ.4వేల విలువైన క్రికెట్ కిట్‌ను అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులు మాట్లాడుతూ...క్రిడలను ఆదరించి క్రీడలకు కావల్సిన సామాగ్రి ఇవ్వాలనే సంకల్పం గొప్పదని, మాకు క్రికెట్‌కిట్‌ను అందచేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణ తనిఖీలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని విత్తన దుకాణాలను శనివారం పెద్దపల్లి టాస్కోఫర్స్ సిఐ కృష్ణ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ చెక్ చేసి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూషలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీని నిందిస్తే పుట్టగతులుండవు



**గూడూరు, మే 27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీని నిందిస్తే బిఆర్ఎస్‌కు పుట్టగతులుండవని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రతే ్యక రాష్ట్ర ఏర్పాటు కొరక ఉ జరుగుతున్న ఉద్యమంలో యువకులు, విద్యార్థులు ఆత్మబలిదానాలకు పాల్పడుతున్న స్థితిని ఆపివేయడానికి అప్పటి ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీ చొరవతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అనుమతి లభించిందని, ఈ విధంగా ఏర్పడిన రాష్ట్రంలో తొమ్మిదన్నరేళ్లుగా అధికారం చెలాయిస్తున్న బిఆర్ఎస్ పాలకులు ప్రతి దానికి కాంగ్రెస్‌పార్టీని నిందించడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో మరోసారి తెలంగాణా ప్రజలను మోసం చేసేందుకు బిఆర్ఎస్ సిద్ధమవుతున్నదన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో ఇంతకాలం నిర్లక్ష ్యంగా వ్యవహరించిన బిఆర్ఎస్ ఇప్పుడు హడావిడి చేస్తున్నదని, గత సంవత్సరం జరిగిన పంట నష్ట పరిహారం చెక్కులను ఇప్పుడు ఇస్తున్నారని, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు, కళ్యాణలక్ష్మి పథకాల చెక్కుల పంపణి చేస్తూ గ్రామాల్లో హడావిడి చేస్తున్నారన్నారు. మోసపూరిత వ్యవహారంతో గ్రామాల్లోకి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ వారిని ప్రజలు నిలదీయాలన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు పారితోషికాలు ఇప్పటి వరకు లేవన్నారు. దత్తత గ్రామాల పేరుతో ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన గ్రామాలలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి.. లాగానే ఉందన్నారు. వీటిపై ప్రజల ముందు తాము చర్చలకు సిద్ధమన్నారు. పంట నష్టపరిహారం చెల్లింపుల విశయంలో రైతులకు అన్యాయం చేసారన్నారు. పంట నష్టపోయిన స్థాయిలో పరిహారం అందించలేకపోయారన్నారు. సర్వే సమయంలో అధికారులు వ్యవహరించిన తీరు కారణంగానే రైతులు నష్టపోయారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, సమ్మెట శ్రీనివాస్, ఎలమందల శ్రీనివాస్, బత్తుల రామన్న, దారావత్ బాలు పాల్గొన్నారు.

# పంచాయతి సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలి



**నెక్కొండ, మే 27, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అనుబంధంగా జెఎసి పిలుపు మేరకు నెక్కొండ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందకు సమస్యలను పరిష్కరించాని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య నరేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అప్పుల పాలవుతున్నారని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం వల్ల అనేక మంది ట్రాక్టర్ కింద పడి చనిపోయారని కరెంటు స్తంబాలు ఎక్కి ప్రమాదవశాత్తు చనిపోయారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేక అనేక కుటుంబాలు రోడ్డున పడి రోదిస్తున్నాయని ఈ విధానాన్ని రద్దు చేయాలని పాత పద్ధతిలోనే వివిధ కేటగిరిలను కొనసాగించాలని 2011 జనాభా ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయిలు, మదర్ యాకయ్య, సంతోష్, హేమ, స్వరూప, రాజు, కొమురయ్య, నర్సమ్మ, లచ్చమ్మ, ఆదిరెడ్డి, యాకయ్య, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ రైతు సమాఖ్య ఆదర్శంగా కొనసాగాలి

**చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త**



రైతుల కోసం ఏర్పడినటువంటి అక్షయ మహిళా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య పలు కార్యక్రమాల్లో ఆదర్శంగా నిలవాలని అడీషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ గొట్టె శ్రీనివాస్ అన్నారు. అధ్యక్షురాలు సృజన అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ఏపిడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన అద్దె ఉపకరణాల కేంద్రం ఇప్పటికే జిల్లాలో తగిన గుర్తింపును పొందిందన్నారు. దానికి అనుగుణంగానే కార్యచరణ రూపొందించాలన్నారు. రైతులకు లాభాలు చేకూరే విధంగా మెలగాలన్నారు. రైతుల కోసం సమాఖ్య సిబ్బంది తమవంతు కృషి చేయాలన్నారు. రైతులు అందించే ఉత్పత్తులకు అనుగుణంగా లాభాలు వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత మాట్లాడుతూ అక్షయ రైతు ఉత్పత్తి సంఘానికి పైలెట్ ప్రాజెక్టుకు అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా మెరుగైన సేవలందిస్తూ రైతుల సంక్షేమానికి అనుగుణంగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఏపిఎం ఈశ్వర్, నెక్కొండ ఎపిఎం శ్రీనివాస్, సిసిలు యాకాంబ్రం, రవి, వెంకటేశ్వర్లు, కట్టయ్య, మాణిక్యం, సుజాత, మంజుల, అక్షయ మేనేజర్ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో నిక్షయ దివాస్ కార్యక్రమం

**ములుగు, మే 27, ప్రబాతవార్త :**



నిక్షయ్ దివాస్ కార్యక్రమం ములుగు జిల్లా ఆసుపత్రిలో జిల్లా టిబి నియంత్రణ అధికారి డా.పోరిక రవీందర్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. డా. రవీందర్ మాట్లాడుతూ టీబీ రోగులు ఒంటరి అనే భావన రావద్దనే ఉద్ధేశ్యంతో మందులు వాడుతున్న వారితో సంతకాలు సేకరించడం జరుగుతుందని, పొందుతున్న సేవలను అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీష్, డిపిఎం పుల్లూరు సమ్మయ్య, ఎస్‌టిఎల్ఎస్ఎల్‌టి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో శనివారం మండల వ్యవసాయ అధికారి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై మండలంలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఏడిఏ ఎన్.శ్రీధర్, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యాన వాఖ అధికారి కళ్యాణి పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ఏడిఏ శ్రీధర్ మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకుంటే అధిక లాభాలు సాధించవచ్చని, ఆసక్తి ఉన్న రైతులు ఉద్యన శాఖ లేదా వ్యవసాయ శాఖ అధికారులకు అప్లికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**గూడూరు, మే 27, ప్రభాతవార్త**

మండలంలోని పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శనివారం పంపిణి చేసారు. ఈమేరకు స్థానిక తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 37 మంది లబ్దిదారుకలు ఈ చెక్కులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద వర్గాలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, బోడ కిషన్, ముక్కా లక్ష్మణ్‌రావులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పథకాలను ప్రజలకు వివరించాలి



**గూడూరు, మే 27, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గడపగడపకు చేర్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ది మల్లయ్య కోరారు. గూడూరులో శనివారం నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 నుండి జూన్ 30 వరకు బిజెపి పదాదికారులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు పూర్తిగా ప్రజాక్షే త్రంలో ఉండాలని, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఈ నెల రోజులు పర్యటిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా, మండల నాయకులు మెరెడ్డి సురేందర్, సమ్మెట సుధాకర్, రాంబాబు, లక్ష్మణ్, నాగరాజు, మేర్గు మల్లయ్య, గుండెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

**కేసముద్రం, మే 27, ప్రభాతవార్త**



భారత మాజీ ప్రధాని దివంగత జవహార్ లాల్ నెహ్రూ 59వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలపార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా నెహ్రూ అందించిన సేవలు, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచిన తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, పొలెపాక నాగరాజు, అయూబ్‌ఖాన్, ఇస్లావత్‌చందు, ఎంపిటిసి దారావత్ బాలు, కీర్తి సురేందర్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, తరాల సుధాకర్, పరాంకుశం శ్రీహరి, సుధాకర్, బీలియా పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
మెడికల్ కాలేజీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీ రజ్వీ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలల్లో మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్న పనులపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రజ్వీ, రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ కాలేజీల్లో వచ్చే తరగతుల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే సూచించిన పనుల నిర్మాణం, వసతుల కల్పన, మెడికల్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏవైనా సమ్యలు ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా తెలియపరచాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేవాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, సంబంధిత వైద్య అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, తత్కాలిక వసతికోసం హాస్టల్ తరగతి గదులు ల్యాబ్ నిర్వహణకోసం ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని, సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ప్రోగ్రా ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్, వైద్యకళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.






# రాష్ట్రస్థాయి సిఎం కప్ క్రీడలకు జిల్లా క్రీడాకారులు




మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త
రాష్ట్రస్థాయిలో జరిగే సిఎం కప్ క్రీడా పోటీలకు మహబూబాబాద్ జిల్లా నుండి క్రీడాకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శనివారం ఎన్‌టిఆర్ స్టేడియం నుండి క్రీడాకారులు, కోచ్‌లతో లైజన్ అధికారులు హైద్రాబాద్ వెళ్లే బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 28 నుండి 31వరకు హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం, గచ్చిబౌలి, సరూర్‌నగర్, జింఖానాగ్రౌండ్, కె.వి.బి.ఆర్ యూసఫ్‌గూడ స్టేడియంలో రాష్ట్రస్తాయిలో సిఎం కప్ క్రీడలు జరుగుతున్నాయని జిల్లాస్థాయిలో విజేతలైన క్రీడాకారులకు రాష్ట్రస్థాయికి పంపుతున్నట్లు తెలిపారు. క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి అనిల్‌కుమార్, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


# పెద్దసారు లేకపాయే.. సిబ్బంది రాకపాయే






## రాముడులేని అయెద్యగా కలెక్టర్ కార్యాలయం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్
ప్రభుత్వం అన్నిశాఖలను ఒకే చోటకు తీసుకవచ్చి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ఆకార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం పాతపద్దతిలోనే తమ విధులను



నిర్వహిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంతోపాటు వివిధ శాఖల్లో పనిచేసే అనేకమంది ఉద్యోగులు దూరప్రాంతాల నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరించడం వలన వారి రాకపోకల్లో మార్పు కనిపించడంలేదు. జిల్లా కలెక్టర్ రెండు రోజులుగా సియం మీటింగ్‌లో ఉండగా శుక్రవారం విధులకు వచ్చే ఉద్యోగుల్లో 80శాతం మంది ఉదయం 12గంటల వరకు ఎవరు కూడా విదుల్లోకి రాలేదు. దీంతో కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల కార్యాలయాలు ఖాళీ కుర్చిలతో దర్శనమిచ్చాయి. దాదాపుగా ఖమ్మం, వరంగల్ నుండి ఎక్కువశాతం మంది ఉద్యోగస్థులు రాకపోకలు కొనసాగించడం వలన రైళ్లపై ఆధారపడి విదులను నిర్వహిస్తున్నారు. శుక్రవారం గోల్కొండ మానుకోటకు 12.30గంటలకు రాగా కృష్ణ ఎక్స్‌ప్రెస్ కూడా 1గంటకు



మహబూబాబాద్‌కు చేరడంతో ఉద్యోగస్థులు కూడా ఆ సమయాన్నే అమలు చేస్తున్నారు. వాస్తవమైతే ఉదయం 10.30గంటలకే విదుల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ తమ ఇష్టానుసారంగా రాకపోకలు కొనసాగిస్తున్నప్పటికీ పై అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం వలనే ఈ తతంగం నడుస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని శాఖల కార్యాలయాలకు తాళాలు కూడా తీయలేదు. ఇది ఇలా ఉండగా ఆయాశాఖల అధికారులు కూడా ఆలస్యంగా విదుల్లోకి చేరడం వలన తమ కింది సిబ్బందిపై చర్యలు తీసుకునే సహసం చేయలేకపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి అన్నిశాఖల్లో పనిచేసే సిబ్బంది, అధికారులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దుర్వాసనకు కారణమైన పాడుబడ్డ బావి మూసివేత

## సహకరించిన ఎమ్మెల్సి పల్లాకు, కాంట్రాక్టర్‌కు కృతజ్ఞతలు



వేలేరు ప్రభాతవార్త మే 27:
గుండ్లసాగర్ గ్రామంలోని ఓ పాడుబడ్డ బావినుండి దుర్వాసనా వస్తున్న కారణంగా గ్రామ ప్రజలు సమస్యను సర్పంచ్ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెల్లారు. ఈ విషయంపై సర్పంచ్ గాదె ధర్మారెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుమారు 60 గజాల వెడల్పు 7 కోలల లోతుగల భావిని పూడ్చుడానికి చిన్న గ్రామం అవడంతో నిధులు కొరత కారణంగా ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అయన చొరవతో కార్పొరేట్ లింగాల కంశిక్రిష్ణ రెడ్డి తన సొంత యంత్రాలతో బావిని పూడ్చి వేయడం జరిగిందని తెలిసారు. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పల్లా సూచన మేరకు గ్రామ దుర్గంధ బావిని పుడ్చినందుకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి, కాంట్రాక్టర్ వంశీ కృష్ణా రెడ్డికి ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య, ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత విజేంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ వంగ ఎల్లయ్య, వార్డు మెంబార్లకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ధి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ధి వేడుకలు జూన్ 2 నుండి 22 వరకు జిల్లాలో గనంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందరంలో ఏ రోజున ఏ శాఖ జిల్లా అధికారులు నిర్వహించాల్సిన కార్యక్రమాలను కలెక్టర్ దిశా నిర్ధేవం చేశారు. జూన్ 2 నుండి 21వ తేది వరకు జరిగే దశాబ్ధి ఉత్సవాలకు సంబందించి ప్రతి ఒక్క కార్యక్రమంలో బ్యాక్ గ్రౌండ్‌లో లోగోను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అన్నారు. జూన్ 2 జెండా వందన కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి నిర్ధేశించిన అజంజాహి మైదాన స్థలంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆర్డీవో వరంగల్ మహేందర్‌జిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్సవకోట, అదనపు కలెక్టర్ లోకల్‌బాడి, అశ్వినితానాజీ, వాకాడే, వరంగల్ ఆర్డీవోలు మహేందర్‌జి, నర్సంపేట, ఆర్డీవో శ్రీనివాస్, డీఆర్‌డీవో సంపత్‌రావు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రాజనాల శ్రీహరిని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్, ప్రజాప్రతినిధులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి మాతృమూర్తి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకొని రాజనాల శ్రీహరిని పరామర్శించి ఆ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుబూతి తెలియజేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, ప్రజాప్రతినిధులు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వరరావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ డిప్యూటి మేయర్ ఎంబాడి రవీందర్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, మాల కుమ్మరి పరుశురాములు, ఎండి షఫి, రాచర్ల జగన్‌తో పాటు ప్రముఖులు పాల్గొని రాజనాల శ్రీహరిని పరామర్శించారు.

